PRGI Reg No -"APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి...



ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 22, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, గురువారం - 12 - మార్చి - 2026, వెల రూ.5/-

## ఇరాన్‌తో యుద్ధంలో మేమే గెలుస్తున్నాం

- 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'లో 51 ఇరాన్ నౌకలను ధ్వంసం చేశామని వెల్లడి
- ఇరాన్ క్షిపణి సామర్థ్యం 10 శాతానికి పడిపోయిందన్న ట్రంప్ 5000 లక్ష్యాలను ఛేదించామని స్పష్టీకరణ
- కొన్ని రోజుల్లోనే ఈ సైనిక చర్య ముగియవచ్చని ట్రంప్ సూచన



ఇరాన్‌తో జరుగుతున్న సైనిక చర్యలో అమెరికా, ఇజ్రాయెల్ నిర్ణయాత్మక విజయం సాధిస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. మిగతా 2లో

## ఇరాన్‌కు రష్యా పూర్తి అండగా ఉంటుంది: పుతిన్

పశ్చిమాసియాలో
గరిష్ట స్థాయికి చేరిన ఉద్రిక్తతలు
ఇరాన్‌కు వ్యూహాత్మక
మద్దతును ప్రకటించిన పుతిన్



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరిన వేళ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇరాన్‌కు తన మద్దతును ప్రకటించారు. ఇజ్రాయెల్, అమెరికాలతో మిగతా 2లో

## 'కూటమి నేతల తీరు ఆకతాయితనంగా ఉంది'



- కల్తీ పాల ఘటన బాధితుల గురించి కూటమి నేతలు పట్టించుకునే స్థితిలో లేరని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎంపీ మార్గాని భరత్ విమర్శించారు.
- కూటమి నేతలకు నాటకాలు వేయడానికి టైం ఉంది.. కానీ కల్తీ పాల బాధితుల గురించి పట్టించుకునే టైం లేదా అని ప్రశ్నించారు.
- మార్చి 10వ తేదీ రాజమహేంద్రవరం ఆసుపత్రిలో కల్తీ పాల బాధితులను పరామర్శించారు మాజీ ఎంపీ మార్గాని భరత్.

రాజమహేంద్రవరం : కల్తీ పాల ఘటన బాధితుల గురించి కూటమి నేతలు మిగతా 2లో

## 'ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్
# మెటీరియల్ హబ్'గా ఏపీ

### గ్రేహౌండ్స్‌ను ఇంకోచోట వాడుకోవాలి

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ 59వ సమావేశం
- ఏపీ టైటానియం, స్ట్రాటజిక్ మెటీరియల్స్ మిషన్ ఏర్పాటుకు సన్నాహాలు
- రాబోయే పదేళ్లలో రూ.50 వేల కోట్ల పెట్టుబడులు, 40 వేల ఉద్యోగాలే టార్గెట్
- శ్రీకాకుళం, అనకాపల్లి, మచిలీపట్నంలో 3 ప్రాసెసింగ్ పార్కుల ఏర్పాటుకు ప్రతిపాదన
- రాష్ట్రంలో లభించే బీచ్ సాండ్ మినరల్స్‌పై ప్రత్యేక దృష్టి



ఆంధ్రప్రదేశ్‌ను 'ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్ మెటీరియల్ హబ్'గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా నిర్దేశించారు. ఇందుకు రాష్ట్ర తీరప్రాంతంలో లభించే విలువైన బీచ్ సాండ్ వంటి ఖనిజ సంపదను సమర్థంగా వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. తద్వారా రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి కొత్త ఊపునివ్వాలని సూచించారు. మంగళవారం సచివాలయంలో గనుల శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 'ఆంధ్రప్రదేశ్ టైటానియం, స్ట్రాటజిక్ మెటీరియల్స్ మిషన్ ఏర్పాటు, పెట్టుబడుల ఆకర్షణ వంటి కీలక అంశాలపై అధికారులతో మిగతా 2లో

## వినోద, పర్యాటక రంగాల
# గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్

ముంబయిలో జరుగుతున్న 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్ మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్(ఐఏఏపీఐ) ఎక్స్ పోలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి దుర్గేష్
ముంబయి వేదికగా అమ్యూజ్‌మెంట్ పార్క్ ఇన్వెస్టర్లకు ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సాదర ఆహ్వానం
ఏపీ ప్రభుత్వం అందిస్తున్న అద్భుత అవకాశాలను పరిశీలించాలని, అమ్యూజ్ మెంట్, థీమ్, వాటర్ పార్క్ లు, అడ్వెంచర్ జోన్ల ఏర్పాటుకు తమతో భాగస్వాములు కావాలని పిలుపు
ఏపీ పర్యాటకంలో పెట్టుబడులు పెట్టండి...



ముంబయి/అమరావతి: పర్యాటక రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వ విధానాలు, మౌలిక సదుపాయాలు, సంస్కరణలు సిద్ధంగా ఉన్నాయని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. మహారాష్ట్రలోని ముంబయిలోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్ లో జరుగుతున్న 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ ఎక్స్‌పోలో మిగతా 2లో

## ప్రభుత్వానికి తలవంచని ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ



- లోక్‌సభలో సోదరుడిని గట్టిగా సమర్థించిన ప్రియాంక గాంధీ
- నెహ్రూను విమర్శించే బీజేపీ నేతలే ఇప్పుడు ఆయన్ను ఉటంకిస్తున్నారని చురక
- స్పీకర్ ఓం బిర్లా తొలగింపు తీర్మానంపై చర్చ సందర్భంగా ఈ వ్యాఖ్యలు

లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తన సోదరుడు, ప్రతిపక్ష నేత మిగతా 2లో

## సిమెంట్ ధర పెంచి ప్రజలపై
# రూ.165 కోట్ల భారం మోపారు

### ఏఐ, ఆటోమేషన్‌పై పట్టు పెంచుకోవాలి

- భారతి సిమెంట్‌కు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా జగన్ పాలన సాగించాడు
- జగన్ చేసిన అప్పులకు ఏటా రూ.71,800 కోట్లు చెల్లించాల్సి వస్తోందని వెల్లడి
- వైసీపీ ఐదేళ్ల పాలనలో చేసిన ఆర్థిక విధ్వంసానికి కాగ్ నివేదికే నిదర్శనమని వ్యాఖ్య
- కూటమి ప్రభుత్వంపై జగన్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని ధ్వజం



గత ఐదేళ్ల జగన్ పాలనంతా సొంత కంపెనీలకు లబ్ధి చేకూర్చడం కోసమే సాగిందని, ముఖ్యంగా భారతి సిమెంట్ వ్యాపారాన్ని విస్తరించడమే మిగతా 2లో

## బంగారం చోరీతో పరకామణి
# భద్రతలో బయటపడ్డ నిర్లక్ష్యం

### కూటమి పాలనలో శ్రీవారి ఆస్తులకు కరువైన రక్షణ

- స్వామి వారి బంగారం చోరీ నిందితుడికి స్టేషన్ బెయిలా?
- పరకామణి చోరీ వెనుక ఉన్న ఆ 'పెద్దలు' ఎవరు?
- సూటిగా ప్రశ్నించిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి
- పరకామణిలో భారీ దొంగతనం
- ప్రభుత్వానిది గప్ చుప్ దర్యాప్తు
- స్వామి వారి కానుకల పరిరక్షణలో వైఫల్యం




కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువున్న తిరుమల పవిత్రతను, భద్రతను కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందని వైయస్సార్సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మిగతా 2లో

## అవి ప్రభుత్వ హత్యలే



- రాజమండ్రి కల్తీ పాల ఘటనలో 11 మంది మృతి
- ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యమే కారణమని షర్మిల తీవ్ర ఆరోపణ
- 11 ఏళ్లుగా లైసెన్స్ లేకుండానే వ్యాపారం జరిగిందని విమర్శ
- మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్
- బాధితులను పరామర్శించని జగన్‌పై కూడా విమర్శలు

రాజమండ్రిలో కల్తీ పాలు తాగి 11 మంది మరణించడంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా స్పందించారు. ఈ మరణాలను ప్రభుత్వ హత్యలుగా మిగతా 2లో

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ
# రాష్ట్రస్థాయి వేడుకల రద్దు


### పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ కీలక సూచనలు

- ఈ నెల 14న పిఠాపురంలో జరగాల్సిన వేడుకల రద్దు
- ఎండల తీవ్రత, వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో కీలక నిర్ణయం
- జిల్లా, నగర, మండల కేంద్రాల్లో స్థానికంగా ఘనంగా వేడుకలు నిర్వహించాలన్న పవన్
- జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ప్రణాళికలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి.



జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ప్రణాళికలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ నెల 14న పిఠాపురంలో భారీ ఎత్తున వేడుకలను నిర్వహించాలని జనసేన తొలుత నిర్ణయించింది. అయితే, ఆ వేడుకలను రద్దు చేస్తున్నట్లు పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. ముఖ్యంగా రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత, వాతావరణ పరిస్థితులపై అందిన నివేదికలను దృష్టిలో ఉంచుకుని జనసైనికుల మిగతా 2లో

## అధికారులు స్టేట్ హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్ తో ముందుకెళ్లాలి



- మండుటెండలు, వడగాల్పులపై హోంమంత్రి అనిత సమీక్ష
- రాష్ట్రంలో భానుడి భగభగలు మొదలవుతున్న వేళ ఏపీ ప్రభుత్వం ముందస్తు చర్యలకు ఉపక్రమించింది.
- ఎండ తీవ్రత, వడగాల్పుల సంసిద్ధతపై విపత్తు నిర్వహణ శాఖ అధికారులతో హోంమంత్రి వంగలపూడి అనిత సమీక్షా సమావేశం నిర్వహించారు.

రాష్ట్రంలో భానుడి భగభగలు మొదలవుతున్న వేళ ఏపీ ప్రభుత్వం ముందస్తు చర్యలకు ఉపక్రమించింది. మిగతా 2లో

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## ఈ చమురు ధరల పెరుగుదల స్వల్పకాలికమే: ట్రంప్

స్వల్పకాలికమేనని, ప్రపంచ భద్రత, శాంతి కోసం మనం చెల్లించే "చిన్న మూల్యం" మాత్రమేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు.ఈ మేరకు ఆయన ఆదివారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రుత్ సోషల్' లో ఒక పోస్ట్ చేశారు. 'ఇరాన్ అణు ముప్పు పూర్తిగా తొలగిపోయిన వెంటనే చమురు ధరలు వేగంగా పడిపోతాయి. అమెరికా, అలాగే ప్రపంచ భద్రత, శాంతి కోసం ఈ మాత్రం స్వల్పకాలిక ధరల పెరుగుదలను భరించడం చాలా చిన్న విషయం' అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.కాగా, గత కొన్ని రోజులుగా ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులు ప్రారంభించినప్పటి నుంచి చమురు ధరలు భారీగా పెరిగాయి. మార్చి 1983 తర్వాత ఒకే వారంలో ఈ స్థాయిలో ధరలు పెరగడం ఇదే తొలిసారి అని అంతర్జాతీయ మీడియా స్పష్టం చేసింది. మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం కారణంగా చమురు ఉత్పత్తి, రవాణాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి. దీంతో ఆదివారం నాటికి చమురు ధరలు ఏకంగా బ్యారెల్‌కు 100 డాలర్ల మార్క్‌ను దాటాయి. గత మూడున్నరేళ్ల కాలంలో చమురు ధరలు ఈ స్థాయికి చేరడం ఇదే ప్రథమం.ఇంధన ధరల పెరుగుదలపై అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్ రైట్ స్పందిస్తూ.. గ్యాస్ స్టేషన్ల వద్ద అమెరికన్లకు ఈ ధరల భారం మరికొన్ని 'వారాల పాటు' తప్పకపోవచ్చని అంగీకరించారు. అయితే, ఈ ఇబ్బంది నెలల తరబడి ఉండబోదని, కొద్ది వారాల్లోనే పరిస్థితులు చక్కబడతాయని ప్రజలకు భరోసా ఇచ్చారు.

## ఇరాన్‌కు రష్యా పూర్తి అండగా ఉంటుంది: పుతిన్

సాగుతున్న ఘర్షణల్లో మిత్రదేశమైన ఇరాన్‌కు మాస్కో అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన ముజ్తబా ఖమేనీకి పుతిన్ అభినందనలు తెలుపుతూ, ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల్లో దేశాన్ని సమర్థవంతంగా నడిపించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.సరిహద్దుల్లో ఎదురవుతున్న సాయుధ దురాక్రమణను తిప్పికొట్టడంలో ఇరాన్‌కు ముజ్తబా నాయకత్వం అవసరమని పుతిన్ పేర్కొన్నారు. ఇటీవల ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఖమేనీ సహా ఇతర అగ్రనేతల మృతిపై ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ఆంక్షలు, యుద్ధ మేఘాల మధ్య రష్యా-ఇరాన్‌ల మధ్య బలపడుతున్న ఈ వ్యూహాత్మక బంధం పశ్చిమాసియా రాజకీయ సమీకరణాలను వేగంగా మారుస్తోంది. రష్యా ఇస్తున్న ఈ బహిరంగ హామీ ఇరాన్‌కు అంతర్జాతీయ స్థాయిలో భారీ నైతిక బలాన్ని చేకూర్చనుంది.

## 'కూటమి నేతల తీరు ఆకతాయితనంగా ఉంది'

పట్టించుకునే స్థితిలో లేరని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎంపీ మార్గాని భరత్ విమర్శించారు. కూటమి నేతలకు నాటకాలు వేయడానికి టైం ఉంది.. కానీ కల్తీ పాల బాధితుల గురించి పట్టించుకునే టైం లేదా అని ప్రశ్నించారు. మంగళవాం, మార్చి 10వ తేదీ రాజమహేంద్రవరం ఆసుపత్రిలో కల్తీ పాల బాధితులను పరామర్శించారు మాజీ ఎంపీ మార్గాని భరత్.రాజమండ్రిలో కూటమి నేతల తీరు ఆకతాయితనంగా ఉంది. నాటకాలు వేయడానికి టైం ఉంది కానీ... చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మంత్రి సత్య కుమార్‌లకు కల్తీ పాల బాధితుల గురించి పట్టించుకునే పరిస్థితి లేదా?, దీన్నో యాక్సిడెంట్‌గా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. బాధితుల శాంపిళ్ళు నేషనల్ ఫోరెన్సిక్ లేబరేటరీకి ఎందుకు పంపలేదు. ఈ వ్యవహారాన్ని సిబిఐకి అప్పగించాలి. అప్పుడే నిజానిజాలు వెల్లడవుతాయి. పోలీసులు అన్ని రకాలుగా దర్యాప్తు జరపాలి. 160 లీటర్ల పాలు తీసుకొస్తే 20 కుటుంబాలు మాత్రమే ఎందుకు ఎఫెక్ట్ అయ్యాయి. పాలలో యూరియా కలిసిందా... ఫార్మాలిన్ కలిసిందా... గిట్టని వాళ్లు ఏమైనా పురుగుల మందు కలిపారా... అన్న విషయాలు ఇప్పటివరకు స్పష్టం కాలేదు. బాధితు కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉంది. ఈ ఘటనలు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్ మిల్క్ ప్రొక్యూర్ మెంట్ యాక్ట్ తీసుకొచ్చారు. ఆ చట్టాన్ని ఎందుకు ఇంప్లిమెంట్ చేయడం లేదు. చిన్నారులు సైతం మృతువుతో పోరాడుతున్నారు. మీ కుటుంబంలోనే ఇటువంటి ఘటనలు జరిగితే ఇలాగే ప్రవర్తిస్తారా?, పురుగుల మందు తీసుకుని ఎలా తీవ్ర అనారోగ్యం ఎదుర్కొంటారో అటువంటి పరిస్థితులు ఇక్కడ కనిపిస్తున్నాయి. ల్యాబ్ నుంచి రిపోర్టు రావడానికి వారాలు ఎందుకు పడుతుంది.ప్రభుత్వం హైడ్రామా ఆడుతోంది.ఈ ఘటన జరిగిన తర్వాత హెరిటేజ్ అడ్వర్టైజ్మెంట్లు విపరీతంగా పెంచింది. ఈ ఘటనను కూడా వ్యాపారం కోసం వాడుకుంటున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్నీ కల్తీయే. బాధిత కుటుంబాలకు 25 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలి' అని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వానికి తలవంచని ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ: లోక్‌సభలో ప్రియాంక గాంధీ

లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తన సోదరుడు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని గట్టిగా సమర్థించారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి తలవంచకుండా నిలబడిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ అని ఆమె కొనియాడారు. మంగళవారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను తొలగించాలంటూ ప్రవేశపెట్టిన తీర్మానంపై జరిగిన చర్చలో ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు.సభకు అధ్యక్షత వహిస్తున్న ప్యానెల్ స్పీకర్ కృష్ణ ప్రసాద్ తెన్నేటి అనుమతితో ప్రియాంక మాట్లాడారు. ఈ సందర్భంగా అధికార పక్షంపై ఆమె చురకలు అంటించారు. "ప్రతిరోజూ నెహ్రూజీని విమర్శించే వారే, ఈ రోజు ఆయనను ఉటంకించడం చూసి నాకు నవ్వొచ్చింది. ఒక్కసారిగా వారికి నెహ్రూజీపై గౌరవం పుట్టుకొచ్చింది. ప్రజాస్వామ్యాన్ని అత్యంత బలోపేతం చేసింది నెహ్రూజీనే అని ఇప్పుడు చెబుతున్నారు" అని ప్రియాంక వ్యాఖ్యానించగా, ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ మద్దతు తెలిపారు.అనంతరం రాహుల్ గాంధీని సమర్థిస్తూ, "గత 12 ఏళ్లుగా ఈ ప్రభుత్వం ముందు తలవంచని వ్యక్తి ఈ దేశంలో ఒక్కరే ఉన్నారు. ఆయనే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ. ఎందుకంటే లోక్‌సభ నాయకుడు నిజం మాట్లాడటానికి వెనుకాడరు. కానీ, వారు (ప్రభుత్వం) నిజాన్ని జీర్ణించుకోలేరు" అని ప్రియాంక అన్నారు.అంతకుముందు, స్పీకర్‌కు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన తీర్మానంపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు స్పందించారు. రాజ్యాంగం ప్రకారం చట్టాలు, నిబంధనలకు అధికార, ప్రతిపక్ష సభ్యులందరూ కట్టుబడి ఉండాలని అన్నారు. "ఏ వ్యక్తి అయినా తనను తాను అన్నింటికీ అతీతుడిగా భావించినప్పుడు, అతడిని నిలదీయడం చాలా ముఖ్యం" అని రాహుల్ గాంధీని ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు.

## అవి ప్రభుత్వ హత్యలే

అభివర్ణించిన ఆమె, రాష్ట్ర ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యం, ఆహార భద్రతా వైఫల్యమే ఈ ఘోరానికి కారణమని ఆరోపించారు.నేడు రాజమండ్రిలోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఇది ప్రమాదం కాదని, అధికారుల ఉదాసీనత వల్లే జరిగిందని అన్నారు. వరలక్ష్మి అనే పాల వ్యాపారి దాదాపు 11 ఏళ్లుగా ఎలాంటి లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్నా, ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణమని విమర్శించారు. అధికారులకు తెలియకుండా ఇన్నేళ్లుగా అక్రమ వ్యాపారం ఎలా సాధ్యమైందని ఆమె ప్రశ్నించారు.ఇథిలీన్ గ్లైకాల్ కలిపిన పాలు తాగడం వల్లే పలువురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారని, కొందరు వెంటిలేటర్‌పై ప్రాణాలతో పోరాడుతున్నారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాలు, నెయ్యి, మద్యం, తాగునీరు సహా అన్ని నిత్యావసరాలు కల్తీమయం అవుతున్నా, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాజమండ్రి వంటి నగరానికి ఒక్కరే ఫుడ్ సేఫ్టీ అధికారి ఉండటం, ఆయన కూడా స్థానికంగా అందుబాటులో లేకపోవడం సిబ్బంది కొరతకు నిదర్శనమన్నారు.ఈ ఘటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నైతిక, పరిపాలనా బాధ్యత వహించాలని షర్మిల డిమాండ్ చేశారు. ఫుడ్ సేఫ్టీ విభాగంలో వెంటనే భారీగా నియామకాలు చేపట్టి, కఠిన తనిఖీలు నిర్వహించాలన్నారు. మృతుల కుటుంబాలకు ప్రకటించిన రూ. 10 లక్షల పరిహారాన్ని రూ. 25 లక్షలకు పెంచాలని కోరారు. బాధితులను మాజీ ముఖ్యమంత్రి జగన్ ఇప్పటివరకు పరామర్శించకపోవడం సరికాదని అన్నారు. సామాన్య ప్రజల పట్ల ఆయన వైఖరి ఏంటో దీని ద్వారా తెలుస్తోందని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ఆహార భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయకపోతే ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం అవుతాయని హెచ్చరించారు.

## అధికారులు స్టేట్ హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్ తో ముందుకెళ్లాలి

ఎండ తీవ్రత, వడగాల్పుల సంసిద్ధతపై విపత్తు నిర్వహణ శాఖ అధికారులతో హోంమంత్రి వంగలపూడి అనిత సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్టేట్ హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్-2026 తో అధికారులు ముందుకు వెళ్లాలని ఆదేశించారు.వేసవిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. వడదెబ్బ కారణంగా ఒక్క మరణం కూడా సంభవించకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. వడదెబ్బ బాధితుల కోసం ఆసుపత్రుల్లో ప్రత్యేక బెడ్లు, అవసరమైన మందులు, అంబులెన్సులను సిద్ధం చేయాలని తెలిపారు. మార్కెట్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి జనసమ్మర్థం గల ప్రాంతాల్లో స్వచ్ఛంద సంస్థల సహకారంతో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. వేసవిలో గృహ అవసరాలకు, తాగునీటి సరఫరాకు ఆటంకం కలగకుండా నిరంతర విద్యుత్ అందించాలని సూచించారు. వడగాల్పుల ప్రభావం ఎక్కువగా ఉండే వృద్ధులు, చిన్నపిల్లలు, ఎండలో పని చేసే కూలీల ఆరోగ్యంపై ప్రత్యేక నిఘా ఉంచాలని పేర్కొన్నారు. మూగజీవాలకు తాగునీరు, నీడ కల్పించేలా పశు సంవర్ధక శాఖ తగిన సూచనలు జారీ చేయాలని తెలిపారు. అధికారులంతా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి, హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.ఎండ తీవ్రత, వడగాల్పుల సంసిద్ధతపై హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత సమీక్ష.కలెక్టర్లు, లైన్ డిపార్టమెంట్స్, విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులతో ఏపిఎస్డీఎంఏ కార్యాలయంలో హోంమంత్రి అనిత సమీక్ష.హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్ 2026 ఆవిష్కరించిన హోంమంత్రి అనిత.అధికారులు స్టేట్ హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్ తో ముందుకెళ్లాలి.సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపిన ఎండీ ప్రఖర్ జైన్.రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగి వడగాల్పులు ఎక్కువగా వీచే అవకాశం : హోంమంత్రి అనితఅధికారులంతా నిరంతరం అప్రమత్తంగా పని చేయాలి.వడదెబ్బ కారణంగా ప్రాణనష్టం లేకుండా చూడాలి.పశువుల రక్షణపై సూచనలు జారీ చేయాలి.వైద్యశాఖ వడదెబ్బ బారిన పడే వారి చికిత్స కోసం బెడ్స్, మెడిసిన్, అంబులెన్సులు సిద్ధం చేయాలి.విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలి.కలెక్టర్లు ఎండ తీవ్రత జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలి.వృద్ధులు, పిల్లలు, బహిరంగ ప్రాంతాల్లో పని చేసే కార్మికులపై ప్రత్యేక దృష్టి సారించాలి.

# 'ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్ మెటీరియల్ హబ్'గా ఏపీ

సుదీర్ఘంగా చర్చించారు.ఈ మిషన్ ద్వారా రాబోయే పదేళ్లలో రూ.50,000 కోట్ల పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు, 40,000 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం కావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేవలం వనరులను వెలికితీయడమే కాకుండా, వాటికి విలువ జోడించడం (వాల్యూ ఎడిషన్)పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రేర్ మినరల్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంలోని వనరులపై పూర్తి అవగాహన పెంచుకోవడంతో పాటు, భవిష్యత్ డిమాండ్‌కు అనుగుణంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా, రాష్ట్రంలోని తీరప్రాంతంలో లభించే బీచ్ సాండ్ మినరల్స్ దేశంలోనే అత్యంత విలువైనవని అధికారులు సీఎంకు వివరించారు. వీటిలో ప్రధానంగా ఇల్మెనైట్, రుటైల్, జిర్కాన్, మోనాజైట్, గార్నెట్, సిల్లిమనైట్ వంటి వ్యూహాత్మక ప్రాధాన్యమున్న ఖనిజాలు ఉన్నట్లు తెలిపారు. ఈ బీచ్ సాండ్ మినరల్స్ నుంచి వచ్చే ఉత్పత్తులు పెయింట్స్, కాస్మెటిక్స్, ఫార్మా రంగాలతో పాటు ఏరోస్పేస్, రక్షణ, శస్త్రచికిత్స పరికరాలు, సెరామిక్స్, ఎలక్ట్రానిక్స్, అణు ఇంధనం, అణు రియాక్టర్ల విడిభాగాల తయారీ వంటి అత్యంత కీలకమైన పరిశ్రమలకు అవసరమని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు.ఈ ఖనిజ సంపదను సమర్థంగా వినియోగించుకునేందుకు రాష్ట్రంలో మూడు ముఖ్యమైన ప్రాసెసింగ్ పార్కులను ఏర్పాటు చేయాలని అధికారులు ప్రతిపాదించారు. శ్రీకాకుళంలో టైటానియం పార్క్ (ఏడాదికి 15 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యం), అనకాపల్లిలో రేర్ ఎర్త్ కారిడార్ (ఏడాదికి 25,000 టన్నుల ఉత్పత్తి లక్ష్యం), మచిలీపట్నంలో సమగ్ర టైటానియం, రేర్ ఎర్త్ కారిడార్‌లను ఏర్పాటు చేయాలని తమ ప్రతిపాదనలను సీఎం ముందుంచారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, గనులు, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో సీఆర్డీఏ అథారిటీ 59వ సమావేశం ప్రారంభమయింది. మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, సీఎస్ సాయిప్రసాద్, పట్టణ అభివృద్ధి, సీఆర్డీఏ, ఏడీసీఎల్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.ప్రభుత్వంలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులు, జీఓఎంల జారీ నిర్ణయాలపై చర్చిస్తున్నారు. అదేవిధంగా సచివాలయం, హెడ్‌ఆర్వోడీ భవనాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించనున్నారు. ఈపీపీ పద్ధతిలో తెలుగు కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేసే విషయంపై సీఎం చంద్రబాబు సమీక్షించనున్నారు. రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణంపై చర్చించనున్నారు. సమావేశాలు నిర్వహించుకునేలా కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం ఇప్పటికే ప్రతిపాదించింది. దీని అమలుపై అధికారులతో సీఎం సమీక్షలో చర్చించనున్నారు.కొత్త కొత్త మార్గాల్లో నేరాలు జరుగుతున్నాయని, ఇవి పోలీసులకు సవాళ్లుగా మారుతున్నాయని అన్నారు. భౌతికంగా కనిపించని నేరాలను కనిపెట్టడం సవాళ్లతో కూడుకున్నదని అన్నారు. కొత్త సవాళ్లు ఎదుర్కోవాలంటే పోలీసు అధికారులు అప్ గ్రేడ్ కావాలని అన్నారు.సమస్యను బాగా అర్థం చేసుకుంటే సగం పరిష్కారం లభించినట్లేనని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రమైనా, దేశమైనా అభివృద్ధి చెందాలంటే శాంతిభద్రతలు బాగుండాలని అన్నారు. శాంతిభద్రతలు బాగున్న రాష్ట్రాలకే పెట్టుబడులు బాగా వస్తున్నాయని అన్నారు. దేశ జనాభాలో తెలంగాణ వాటా 2.5 శాతం కాగా, జీడీపీలో మాత్రం 5 శాతం అందిస్తోందని అన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతానికి చేరాలనేది తమ ఆశయమని అన్నారు.'ఈ రెండేళ్లలో 90 శాతం అధికారులకు పోస్టింగులు ఎలా వస్తున్నాయో టీవీల్లో చూసి ఉంటారు. అధికారులను ఏ, బీ, సీ కేటగిరీలుగా మార్చుకొని పెట్టుకున్నా. దానికి అనుగుణంగానే వారికి పోస్టింగ్స్ ఇస్తున్నా' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ విషయంలో తాను రైట్ కావచ్చని, రాంగ్ కావచ్చని అంటూనే.. మీరంతా డేటా పెట్టుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. అప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. టార్గెట్ పెట్టుకోకుండా ఏ పరీక్ష రాసినా.. ఉత్తమ ఫలితాలు సాధించలేరన్నా రు. తెలంగాణ పోలీసు అకాడమీలో సోమవారం జరిగిన 'తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్-2026'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రసంగించారు. కింది స్థాయి ఉద్యోగుల సమస్యలను అర్థం చేసుకోవాలని, వారితో ఉన్నతాధికారులు కనెక్ట్ కావాలని, అప్పుడే సమస్యలను పరిష్కరించవచ్చని చెప్పారు. పోలీసింగ్‌లో మానవీయ కోణం పెరగాలని, మనతో పనిచేసే సిబ్బంది గౌరవాన్ని, అవసరాలను గుర్తించి సహాయం చేస్తే మనకోసం వాళ్లు వంద శాతం పని చేస్తారని చెప్పారు. ఇప్పటికీ తాను సర్పంచుల తో మాట్లాడుతూ నిర్ణయాల్లో మార్పులు చేసుకుంటున్నానని, వింటే చాలా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. మన్‌కీబాత్‌లో ఆయన (మోదీ) చెప్పేది ఒక సైడే వినాల్సి ఉంటుందని, మనం చెప్పే ది ఉండదన్నారు. పోలీసుశాఖకు బడ్జెట్ కేటాయింపులు పెంచేందుకు ప్రయత్నిస్తానన్నారు. ప్రతి డిసెంబరులో ఈ రిట్రీట్ చేయాలని సూచించారు. 'ప్రస్తుతం సైబర్ క్రైం.. డ్రగ్స్.. డార్క్ వెబ్‌సైట్.. ఇలా నేర స్వరూపమే మారిపోయింది. ఎక్కడెక్కడో కూర్చుని మొబైల్ ద్వారా సైబర్ నేరాలు చేసేస్తున్నారు. డ్రగ్స్ సరఫరా చేసేస్తున్నారు. ఈ కొత్త సమస్యలను పరిష్కరించేలా పోలీసులు అప్‌గ్రేడ్ కావా లి' అని చెప్పారు. డిజిటల్ ఎవిడెన్స్‌కు ప్రాధాన్యం పెరిగిందని, సాంకేతిక నైపుణ్యమున్న అధికారులు లేరన్నారు. 'ఎక్కడ ఏ సమస్య వచ్చినా మొట్టమొదట బద్‌నామ్ అయ్యేది పోలీస్ వ్యవస్థ. ఏ ఆపతి వచ్చినా సాయం కోసం ప్రజలు చర్రీసది పోలీస్ వైపే. ఆయా సమస్యల పరిష్కారానికి ఎస్ఐబీ, గ్రేహౌండ్స్, ఏసీబీ, సీఐడీ వంటి వ్యవస్థలు ఏర్పాటు చేశారు. కానీ, ఇప్పుడు ప్రపంచంలో వచ్చిన మార్పులకు ఈ వ్యవస్థలు సరిపోవడం లేదు' అని చెప్పా రు. కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఒక డాటా సెంటర్ ఏర్పాటు చేయాలని, దానికో ఉన్నతాధికారిని పెట్టాలని, ఏ పోలీసు స్టేషన్లో నేరం జరిగినా.. విచారణలో సేకరిస్తున్న సమాచారాన్ని ఇక్కడ నిక్షిప్తం చేయాలని, అప్పుడు భవిష్యత్తు దర్యాప్తులో దాన్ని సాంకేతికత సాయంతో వాడుకోవచ్చని సూచించారు. పోలీసు శాఖలో కృతిమ మేధ వినియోగం పెరగాలన్నారు. ట్రాఫిక్ ప్రధాన సమస్యని, ఫిజికల్ పోలీసింగ్ పెరగాలని నిర్దేశించారు. ప్రజల ప్రవర్తన మారకుండా ఎన్ని చట్టాలు చేసినా మార్పు రాదన్నారు. రాబోయే 25 ఏళ్లకు యాక్షన్‌ప్లాన్ తయారు చేసుకోవాలని సూచించారు.

# జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ రాష్ట్రస్థాయి వేడుకల రద్దు

క్షేమం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.తొలుత పిఠాపురం వేదికగా రాష్ట్ర స్థాయి వేడుకలు నిర్వహించి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపాలని భావించినప్పటికీ, ప్రతికూల వాతావరణం దృష్ట్యా వ్యూహం మార్చారు. రాష్ట్ర స్థాయి భారీ బహిరంగ సభకు బదులుగా, ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా, నగర, మండల కేంద్రాల్లో ఎక్కడికక్కడ స్థానికంగానే ఘనంగా నిర్వహించాలని పవన్ కల్యాణ్ పార్టీ శ్రేణులను ఆదేశించారు. మార్చి 14 అనేది జనసైనికులకు, వీర మహిళలకు ఒక పండగలాంటి రోజని, ఆ ఉత్సాహం తగ్గకుండా స్థానిక స్థాయిలోనే కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు.పిఠాపురంలో భారీ సభ రద్దు కావడంతో ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జనసేన కార్యాలయాలు పండుగ వాతావరణానికి సిద్ధమవుతున్నాయి. నియోజకవర్గాల వారీగా పార్టీ జెండా ఆవిష్కరణలు, సేవా కార్యక్రమాలతో ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వ పార్టీల్లో ఒకటైన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై ఆ పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక సూచనలు చేశారు.మార్చి 14వ తేదీకి జనసేన పార్టీ ఆవిర్భావమై 12 వసంతాలు పూర్తవుతుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రస్థాయిలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై పవన్ కల్యాణ్ ఆంక్షలు విధించారు. ఎండల తీవ్రత దృష్ట్యా రాష్ట్ర స్థాయి వేడుకలను రద్దు చేశారు. ఉమ్మడి జిల్లా కేంద్రాలు, నగరాలు, మండలాలు, పంచాయతీల్లో వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. ఎక్కడికక్కడే వేడుకలు జరుపుకునేలా చూడాలని పార్టీ నేతలు, కార్యకర్తలకు సూచించారు. ఈ మేరకు జనసేన పార్టీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.తొలుత పిఠాపురంలో రాష్ట్రస్థాయి వేడుకలు నిర్వహించాలని నిర్ణయించారు. వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉంటాయని రిపోర్టులు చెప్పడంతో.. వేడుకల నిర్వహణను మార్చినట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని జిల్లా, సిటీ, మండల కేంద్రాల్లో నిర్వహించుకోవాలని పవన్ సూచించారు. స్థానికంగానే వేడుకల్ని ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వేడుకల్లో భాగంగా పార్టీ జెండాను జన సైనికులు, వీర మహిళలు, నాయకులు, ఉద్యమి సభ్యత్వం పొందినవారి సమక్షంలో ఎగురవేస్తారని తెలిపారు. సైద్ధాంతిక బలంతో రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి జనసేన పార్టీ ఏ విధంగా ముందుకు సాగుతుంతో పార్టీ శ్రేణులకు, ప్రజలకు వివరించాలని పవన్ పేర్కొన్నారు.భారత ప్రథమ పౌరురాలు, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు జరిగిన అవమానంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ స్పందించారు. రాష్ట్రపతి పదవిని అవమానించేలా బెంగాల్ ప్రభుత్వం వ్యవహరించడం బాధ కలిగించిందని ఎక్స్ వేదికలో చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఘటన విచారకరమని అన్నారు.చర్చల సమయంలో పాటించాల్సిన విధానాలపై కూడా వివరణ ఇవ్వనున్నారు. ప్రజా సమస్యలను సమర్థంగా సభలో ప్రస్తావించేందుకు అవసరమైన వ్యూహాలపై కూడా ఈ సమావేశంలో చర్చించనున్నట్లు సమాచారం. వర్క్‌షాప్‌ను కేటీఆర్ ప్రారంభించనుండగా, ముగింపు సమావేశంలో హరీశ్ రావు కీలక సూచనలు చేయనున్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశాలను దృష్టిలో పెట్టుకుని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలుస్తోంది. కాగా, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 16 నుంచి 30 వరకు జరగనున్నాయి.కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధతపై శాసనసభలో ప్రైవేటు మెంబర్ బిల్లు పెడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. రాహుల్ గాంధీ ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి చేయలేదని ఆయన గుర్తు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయ భవనంలో సిరిసిల్ల, వేములవాడ మునిసిపాలిటీల్లో ఇటీవల గెలుపొందిన బీఆర్ఎస్ కౌన్సిలర్ల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులతో 'రాహుల్ బంధు' అనే కొత్త పథకం మొదలుపెట్టాడన్నారు. సంవత్సరానికి రూ.1000 కోట్లు రాహుల్ గాంధీకి ఇచ్చే రాహుల్ బంధు పథకాన్ని రేవంత్ పక్కాగా అమలు చేస్తున్నారని విమర్శించారు. ఈ పథకం ద్వారా రేవంత్ తన సీఎం సీటును కాపాడుకుంటున్నారని, సామంతరాజులా రాహుల్ కుటుంబానికి కప్పం కడుతున్నారని వ్యాఖ్యానించారు. రాహుల్‌కు చెల్లించాల్సిన కప్పం కోసం హైదరాబాద్ నుంచి ఖమ్మం దాకా పేదల ఇళ్లను కూలగొట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రైతులకు అబద్ధాలు చెప్పి రేవంత్‌రెడ్డి సీఎం సీట్లో కూర్చున్నడు. ఆ కుర్చీలో ఐదేండ్లు ఉండాలంటే సామంతరాజు లెక్క ఢిల్లీకి కప్పం కడుతూ ఉండాలె.

# సిమెంట్ ధర పెంచి ప్రజలపై రూ.165 కోట్ల భారం మోపారు

లక్ష్యంగా పనిచేశారని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రస్థాయిలో విమర్శించారు. సిమెంట్ ధరను కృత్రిమంగా పెంచి ప్రజాధనాన్ని తన కంపెనీకి మళ్లించారని, అదే సమయంలో తన మీడియా సంస్థ అయిన సాక్షికి వందల కోట్ల రూపాయల ప్రకటనలు ఇచ్చుకున్నారని ఆరోపించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.జగన్ తన అధికారాన్ని పూర్తిగా దుర్వినియోగం చేశారని పార్థసారథి ధ్వజమెత్తారు. "రాష్ట్రానికి ఆదాయం తెచ్చే మార్గాలను గాలికొదిలేసిన జగన్, తన కంపెనీల ఆదాయానికి మాత్రం ఎలాంటి లోటు రాకుండా చూసుకున్నారు. భారతి సిమెంట్‌కు లబ్ధి చేకూర్చేందుకు సిమెంట్ బస్తాపై రూ.3 పెంచి, ప్రజలపై ఏకంగా రూ.165 కోట్ల భారం మోపారు. ఈ నిర్ణయంతో భారతి సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం మూడు రెట్లు పెరిగింది. మరోవైపు, సాక్షి పత్రికకు ప్రకటనల రూపంలో రూ.400 కోట్లకు పైగా కట్టబెట్టారు. ప్రత్యేక జీవోలు జారీ చేసి వాలంటీర్లు, సచివాలయ సిబ్బందితో బలవంతంగా సాక్షి పత్రికను కొనిపించారు. దీన్నిబట్టి ఆయన పాలన ఎవరి కోసం సాగిందో స్పష్టమవుతోంది" అని పార్థసారథి విమర్శించారు.జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని, ఆయన సృష్టించిన ఆర్థిక విధ్వంసానికి కాగ్ నివేదికే సాక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో రాష్ట్రం మొత్తం రూ.9.70 లక్షల కోట్ల అప్పు చేసిందని, ఈ అప్పులకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏటా రూ.71,800 కోట్లు అసలు, వడ్డీల రూపంలో చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఇప్పుడు అసెంబ్లీకి రాకుండా ఇంట్లో కూర్చుని, కూటమి ప్రభుత్వంపై జగన్ అసత్య ప్రచారాలు చేస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.87 వేల కోట్లు అప్పు చేసిందని దుష్ప్రచారం చేస్తున్నారు. కానీ కాగ్ నివేదిక ప్రకారం ఆ ఏడాదిలో మొత్తం అప్పు రూ.81 వేల కోట్లు. అందులో తొలి మూడు నెలలు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వమే రూ.27,025 కోట్లు అప్పు చేసింది. ఆ తర్వాత తొమ్మిది నెలల్లో కూటమి ప్రభుత్వం రూ.53 వేల కోట్లు మాత్రమే అప్పు చేసింది. జగన్ చేసిన అప్పులతో ఆస్తులు సృష్టించలేదు, కానీ మేం మూలధన వ్యయం కింద రూ.16 వేల కోట్లు ఖర్చుచేసి భవిష్యత్ తరాలకు ఆస్తులను అందిస్తున్నాం" అని పార్థసారథి వివరించారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాల అమలులో రాజీ పడటం లేదని మంత్రి తెలిపారు. "జగన్ హయాంలో ఐదేళ్లలో అమ్మ ఒడికి రూ.26 వేల కోట్లు ఖర్చు చేస్తే, మా ప్రభుత్వం ఐదేళ్లలో రూ.35 వేల కోట్లు ఖర్చు చేయనుంది. సామాజిక పింఛన్లకు జగన్ రూ.58,500 కోట్లు ఖర్చు చేస్తే, మేం కేవలం 20 నెలల్లోనే రూ.58,654 కోట్లు చెల్లించాం. చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతో రాష్ట్రంలో మళ్లీ విశ్వసనీయత పెరిగింది. జగన్ పాలనలో వెళ్లిపోయిన కంపెనీలు తిరిగి పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నాయి. ఇప్పటికే 20 పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చి, 20 నెలల్లో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. తద్వారా 6.50 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం.

# బంగారం చోరీతో పరకామణి భద్రతలో బయటపడ్డ నిర్లక్ష్యం

తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం నెల్లూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తిరుమల పరకామణిలో జరిగిన బంగారం, వెండి ఆభరణాల చోరీ ఉదంతంపై ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఎండగట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తిరుమలలో అపచారాలు పెరిగిపోయాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 2024 సెప్టెంబరు నుంచే పరకామణిలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగి పెంచలయ్య దొంగతనాలు చేస్తున్నా ప్రభుత్వం గుర్తించ లేకపోవడం భద్రతా వైఫల్యమేనని తేల్చి చెప్పారు. 2025 జనవరి 11న విజిలెన్స్ అధికారులు అతడ్ని పట్టుకున్నా ఆ విషయాన్ని గోప్యంగా ఉంచి, నిందితుడికి వెంటనే బెయిల్ మంజూరు కావడంలో ప్రభుత్వ ఉదాసీనత స్పష్టంగా కనిపిస్తోందని మండిపడ్డారు. గతంలో వైయస్ జగన్ హయాంలో చోరీకి గురైన ఆస్తులను తిరిగి టీటీడీకి రాయించగలిగితే. నేడు కూటమి ప్రభుత్వం దొంగలకు కొమ్ముకాస్తుందని" ఆక్షేపించారు. తిరుమల ప్రతిష్టను మసకబారుస్తున్న పాలకమండలి చైర్మన్ బీఆర్ నాయుడిపై కాకాణి నిప్పులు చెరిగారు. ఆయన తక్షణమే తన పదవికి రాజీనామా చేయడంతో పాటు, పరకామణి చోరీ వెనుక ఉన్న అసలు సూత్రధారులను బయటకు తీసుకురావాలంటే... ఈ కేసును సీబీఐకి అప్పగించాలని కాకాణి గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే...2024 జూన్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే... అదే ఏడాది సెప్టెంబరు నుంచి పరకామణిలో అవుట్ సోర్సింగ్ లో పనిచేస్తున్న పెంచలయ్య అనే వ్యక్తి దొంగతనాలు చేయడం మొదలుపెట్టాడు. 2024 సెప్టెంబరు నుంచి దొంగతనాలు చేస్తుంటే 2025 జనవరి 11న విజిలెన్స్ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా అతడ్ని పట్టుకున్న అధికారులు... జరిగిన దొంగతనం ఎవరికీ తెలియకూడదు అన్నట్టు గప్ చుప్ గా దర్యాప్తు నిర్వహించి.. వెంటనే నిందితుడికి బెయిల్ మంజూరు చేశారు. ఈ వ్యవహారమంతా చూస్తుంటే ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు స్పష్టమవుతోంది. వైయస్.జగన్ సీఎంగా ఉన్నప్పుడు ఇదే విధంగా దొంగతనం జరిగితే దానికి సంబంధించి లోక్ అదాలత్ ద్వారా రూ.15 కోట్ల ఆస్తులను టీటీడీకి రాయించాం. కనీ ఇవాళ పరకామణిలో జరిగిన చోరీ అత్యంత ఆందోళన కలిగిస్తోంది. కోట్లాది మంది భక్తుల విశ్వాసాలను, మనోభావాలను దెబ్బతీస్తోంది. స్వామి వారి మొక్కు తీర్చుకునే క్రమంలో వివిధ రూపాల్లో స్వామి వారికి భక్తులు కానుకలు సమర్పిస్తారు. కానీ భక్తుల మనోభావాలకు భిన్నంగా పరకామణిలో దొంగతనం జరుగుతుంటే... ప్రభుత్వం పట్టీపట్టనట్టు వ్యవహరించడం అత్యంత దుర్మార్గం. శ్రీవారికి భక్తులిచ్చే ప్రతి కానుక పవిత్రమైనదిగా భావించాలి.

# వినోద, పర్యాటక రంగాల గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆధునిక పర్యాటక రంగంలో అమ్యూజ్‌మెంట్, థీమ్ పార్కులు కీలకమైన స్తంభాలుగా ఎదిగిన నేపథ్యంలో కుటుంబాలు వినూత్న అనుభూతుల కోసం, యువత సాహస క్రీడల కోసం , సామాన్య పర్యాటకులు కొత్తదనం కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొంటూ అమ్యూజ్‌మెంట్ రంగంలోని జాతీయ, అంతర్జాతీయ ఇన్వెస్టర్లను ఉద్దేశించి ప్రసంగించారు. స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, వేలాది ఉద్యోగాలను సృష్టించడం తద్వారా సమాజ జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పర్యాటక రంగంలో ఇన్వెస్టర్లకు అందిస్తున్న రాయితీలను తెలుపుతూ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు. మంత్రి దుర్గేష్ స్పీచ్ పై ఇన్వెస్టర్లు హర్షం వ్యక్తం చేశారు. ముందుగా ఎక్స్‌పోను ప్రారంభించిన మంత్రి దుర్గేష్ స్టాళ్లను పరిశీలించి ఏపీ పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు.పలు స్టాళ్ల వద్దకు వెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన వినోద సాధనాలను పరిశీలించారు. కార్యక్రమం అనంతరం ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ చైర్మన్ అంకూర్ మహేశ్వరితో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా: సుదీర్ఘ తీరప్రాంతం, గొప్ప సాంస్కృతిక వారసత్వం, వైవిధ్యమైన ప్రకృతి దృశ్యాలు కలిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యాటక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని మంత్రి దుర్గేష్ అన్నారు. ఏపీ ప్రభుత్వం పర్యాటక రంగానికి 'పారిశ్రామిక హోదా' కల్పించిందని, నూతన పర్యాటక పాలసీ 2024-29 ద్వారా ఇన్వెస్టర్లకు 25 శాతం వరకు ఫిక్స్‌డ్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ సబ్సిడీ,పారిశ్రామిక ధరలకే విద్యుత్ సరఫరా,ఎలక్ట్రిసిటీ డ్యూటీ రీయింబర్స్‌మెంట్,100 శాతం నెట్ ఎస్జీఎస్టీ రీయింబర్స్‌మెంట్,ఉపాధి కల్పన ఆధారిత సబ్సిడీలు తదితర భారీ రాయితీలు కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. దేశంలోనే తొలిసారిగా ప్రత్యేక భూ కేటాయింపు విధానం: హోటళ్లు, థీమ్ పార్కులు, రిసార్టుల కోసం భూ కేటాయింపు ప్రక్రియను సరళతరం చేస్తూ 'టూరిజం ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీ 2025'ను దేశంలోనే మొదటిసారిగా ఏపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మంత్రి దుర్గేష్ వివరించారు. రూ. 50 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టే ప్రాజెక్టులకు స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ద్వారా నేరుగా భూ కేటాయింపులు జరుగుతాయని స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047:సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల దార్శనికతతో 'స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047'ని రూపొందించామని మంత్రి దుర్గేష్ తెలిపారు. దీని ద్వారా ఏపీని ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు. గత ఏడాది కాలంలోనే 102 ఒప్పందాల ద్వారా రూ. 18,448 కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని ఆయన వెల్లడించారు. అదనంగా, స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ద్వారా రూ. 9,446 కోట్ల పెట్టుబడితో 7,348 క్లాసిఫైడ్ హోటల్ గదుల నిర్మాణానికి ఆమోదం తెలిపామన్నారు. పర్యాటక రాయితీలను పొందడంలో పారదర్శకత, వేగం, ఎటువంటి ఇబ్బందులు లేని ప్రక్రియను నిర్ధారించడానికి పర్యాటక విధానానికి సంబంధించిన 'ఆపరేషనల్ గైడ్‌లైన్స్' విడుదల చేసినట్లు వివరించారు.

# మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం


### వెలుగోడు రిజర్వాయర్‌లో చేప పిల్లల విడుదల



నేటి శుభోదయ వెలుగోడు : నంద్యాల జిల్లా ప్రతినిధి మార్చి 11 న్యూస్ :నంద్యాల జిల్లా, శ్రీశైలం నియోజకవర్గంలోని వెలుగోడు రిజర్వాయర్‌లో ఈరోజు చేప పిల్లలను వదిలే కార్యక్రమం నిర్వహించారు. ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ వీరనాయక్ ఆధ్వర్యంలో మాజీ అఖ్వా చైర్మెన్ బి.ఎస్. నవీన్ కుమార్ గారి చేతుల మీదుగా 3.12 లక్షల చేప పిల్లలను రిజర్వాయర్‌లో వదిలారు.ఈ సందర్భంగా బి.ఎస్. నవీన్ కుమార్ మాట్లాడుతూ, గౌరవ మత్స్య శాఖ మంత్రివర్యులు మరియు స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మరియు ఎంపీ గారి కృషితో ౹ావీమ్ స్కీమ్ కింద ఇప్పటి వరకు దాదాపు 25 లక్షల చేప పిల్లలను వెలుగోడు రిజర్వాయర్‌లో వదిలామని తెలిపారు. మత్స్యకారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అబ్జర్వర్‌గా వి.వి.ఆర్. బాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అస్లాం భాష, వైస్ ప్రెసిడెంట్ రమణ, మత్స్యకారులు జంబులయ్య, గోవింద్, జు×వ్రీుజ రమణ, ఆంజనేయులు, మీసాల మధు టీడీపి అధ్యక్షులు అబ్దుల్ కలం, ఉపాధ్యక్షులు రమణ తదితరులు పాల్గొన్నారు.




# దివ్యాంగుడికి బ్యాటరీ సైకిల్ అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట, మార్చి11(బేతురంగ ,నేటి శుభోదయ):జగ్గయ్యపేట నియోజకవర్గం, చిల్లకల్లు గ్రామానికి చెందిన షరీఫ్ అనే దివ్యాంగుడికి 50 వేల రూపాయల విలువైన బ్యాటరీ సైకిల్‌ను శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అందజేశారు. 10 రోజుల క్రితం పింఛన్ అందించడానికి చిల్లకల్లు గ్రామానికి వెళ్లిన సమయంలో షరీఫ్ తనకు ప్రభుత్వం ద్వారా బ్యాటరీ సైకిల్ ఇప్పించవలసిందిగా ఎమ్మెల్యే తాతయ్య కి వినతిపత్రం ఇచ్చాడు. ప్రస్తుతం బ్యాటరీ సైకిళ్ల నిల్వలు లేనందున వెంటనే చర్యలు తీసుకోవాలని భావించిన ఎమ్మెల్యే తాతయ్య , ఎంత ఖర్చైనా పరవాలేదని బ్యాటరీ సైకిల్ తెప్పించాలని నియోజకవర్గ దివ్యాంగుల సంఘం అధ్యక్షులు వడ్డెపూడి ఉమామహేశ్వరరావు కు ఆదేశించారు. ఎమ్మెల్యే సూచనల మేరకు ఉమామహేశ్వరరావు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అందజేసిన నిధులతో బ్యాటరీ సైకిల్ కొనుగోలు చేసి ఎమ్మెల్యే తాతయ్య గారి చేతుల మీదుగా దివ్యాంగుడు షరీఫ్‌కు బ్యాటరీ సైకిల్ అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దివ్యాంగులకు సహాయం చేయడం ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని, సమాజంలో ఉన్న ప్రతీ ఒక్కరు ముందుకు వస్తే దివ్యాంగుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపవచ్చని తెలిపారు. షరీఫ్‌కు వెంటనే బ్యాటరీ సైకిల్ అందేలా కృషి చేసిన అధ్యక్షులు వడ్డెపూడి ఉమామహేశ్వరరావు గారిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు అనంతరం వడ్డెపూడి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ 50 వేల రూపాయల విలువైన బ్యాటరీ సైకిల్‌ను స్వయంగా అందించి దివ్యాంగుడికి తోడుగా నిలిచి వారికి సంబంధించిన ప్రతి అంశంలో అందుబాటులో ఉండి సహాయం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)కు కృతజ్ఞతలు తెలిపారు. తాతయ్య స్ఫూర్తితో నియోజకవర్గంలోని ప్రముఖులు కూడా ముందుకు వచ్చి దివ్యాంగుల అభివృద్ధికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అడుసుమల్లి ప్రభాకర్, మల్లెల కొండయ్య, దర్శి విజయ నరసింహారావు, కుకుట్ల రామలింగేశ్వర రావు, మారేపల్లి శౌరి ,పసుపులేటి శ్రీనివాసరావు, గుమ్మ వెంకటేష్, పునుగుపాటి పుల్లారావు, నలజాల రాజు, గుమ్మ మధు మరియు దివ్యాంగుల సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కావూరి సాంబశివరావు మృతి తీరని లోటు

### ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఢిల్లీ,ఏలూరు, నేటి శుభోదయ ::: సీనియర్ రాజకీయ నాయకులు, కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు మృతి పట్ల ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. పార్లమెంటు సమావేశాల సందర్భంగా ఢిల్లీ లో ఉన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అక్కడినుంచే కావూరి మృతికి సంతాపం తెలుపుతూ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కావూరి మృతి ఏలూరు జిల్లాతోపాటు రాష్ట్రానికే తీరనిలోటని, రెండుసార్లు ఏలూరు నుంచి, మూడు సార్లు మచిలీపట్నం నుంచి మొత్తంగా ఐదు సార్లు లోక్ సభకు ప్రాతినిధ్యం వహించిన కావూరి సాంబశివరావు రాష్ట్రానికి విశేష సేవలు అందించారన్నారు. మన్మోహన్ సింగ్ కేబినెట్‌లో కేంద్ర జౌళి శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన కావూరి జౌళి రంగంలో ఆధునీకరణకు ఆయన అనేక సంస్కరణలు చేపట్టారని కొనియాడారు. అంతేకాకుండా 'కావూరి ఛారిటబుల్ ట్రస్ట్' ద్వారా విద్య, వైద్య రంగాల్లో ఆయన చేసిన సామాజిక సేవలు నేటికీ ఎంతో మందికి అండగా నిలుస్తున్నాయన్నారు. పారిశ్రామికవేత్తగా, సీనియర్ రాజకీయ నాయకునిగా ఎన్నో సేవలు అందించిన కావూరి సాంబశివరావు మృతి దిగ్భ్రాంతి కలిగించిందని చెప్పిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కావూరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

# అమరావతి లో జరిగిన కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి



ఏలూరు, అమరావతి, నేటి శుభోదయ ::రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్ర మంత్రులతో బుధవారం నుండి రెండురోజుల పాటు జరగనున్న జిల్లా కలెక్టర్ల సదస్సులో మొదటిరోజు బుధవారం సదస్సులో పాల్గొన్న ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి. కలెక్టర్ల సమావేశానికి హాజరైన మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు. మొదటి రోజు కలెక్టర్ల సమావేశంలో స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు, పది సూత్రాలు, స్వచ్ఛాంధ్ర, జీఎస్డీపీ లక్ష్యాలు, జిల్లాల్లో విజయవంతమైన కార్యక్రమాలపై సమీక్షించిన ముఖ్యమంత్రి.పీపీపీ ప్రాజెక్టులు, ఆర్టీజీఎస్, సుపరిపాలనలో సాంకేతికత, పెట్టుబడులు, వైద్యారోగ్యం, సూపర్ సిక్స్ పథకాలపై చర్చ జరిగింది..

# 14 సంవత్సరాల బాలికలకు వ్యాక్సిన్ తప్పకుండా వేయించండి

### యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు




యాడికి మార్చి 11 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు బుధవారం మహిళల ఆరోగ్య సంరక్షణ భాగంగా జిల్లా ఆరోగ్య శాఖ వైద్య అధికారి ఈబీ దేవి ఆదేశాల మేరకు గర్భాశయ ముఖ ద్వారా వచ్చు క్యాన్సర్ని అడ్డుకొనుటకు ముఖ్య కారణమైన హ్యూమన్ పాపిలోమా వైరస్ ను అరికట్టడానికి 14 నుంచి 15 సంవత్సరాలు వయసుగల మహిళలకు క్యాన్సర్ సోకకుండా హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సిన్ వేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో ప్రతాపరెడ్డి, ఈ ఓ ఆర్ డి శశికళ పాల్గొనడం జరిగింది. దీనివల్ల మహిళలందరికీ క్యాన్సర్ మీద అవగాహన మరియు వారి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఆరోగ్య పరమైన సూచనలు ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో ముఖ్య వైద్యాధికారులు డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్ వీరితో పాటు సిహెచ్ఓ జుబేదా, పిహెచ్ఎన్ శోభకుమారి, హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, హెల్త్ అసిస్టెంట్ మద్దిలేటి, స్టాఫ్ నర్సు, ఏఎన్ఎంలు , ఎంఎల్ హెచ్ పి లు, ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.



# పరాయి గడ్డపై భాష తెలియక.. చేతిలో పైసా లేక.. కొండపల్లి కుటుంబం కన్నీటి వ్యధ!

--పూరీ యాత్రలో సర్వం కోల్పోయిన దివ్యాంగుడి కుటుంబం.

-ఆపదలో అండగా నిలిచిన జనసేన నేతలు

అక్కల గాంధీ ఆదేశాలతో బాధితులను క్షేమంగా సొంతూరికి చేర్చిన బొలిశెట్టి శ్రీకాంత్, పురమా సతీష్

ఇబ్రహీంపట్నం , మార్చి 11 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) దైవ దర్శనం కోసం వెళ్లిన ఆ కుటుంబానికి విధి వెక్కిరించింది. శారీరక వైకల్యాన్ని సైతం లెక్కచేయకుండా జగన్నాథుడిని చూడాలన్న ఆశతో వెళ్లిన ఆ దివ్యాంగుడికి ఒడిశా గడ్డపై నరకం కనిపించింది. దొంగల ధాటికి సర్వం కోల్పోయి, భాష తెలియక, పైసా లేక, ఆకలితో అలమటించే పసిపిల్లలతో ఆ కుటుంబం పడిన వేదన వర్ణనాతీతం.

## సర్వం దోచుకున్న దుండగులు:

ఎన్టీఆర్ జిల్లా కొండపల్లిలోని శివాలయం సెంటర్ ప్రాంతానికి చెందిన ఒక కుటుంబం (నలుగురు పెద్దలు, ఇద్దరు చిన్నారులు) పూరీ జగన్నాథుడి దర్శనం కోసం ఒడిశా వెళ్లారు. దర్శనం ముగించుకుని తిరుగు ప్రయాణమవుతున్న తరుణంలో రైల్వే స్టేషన్‌లో గుర్తు తెలియని దుండగులు వారిపై కన్నేశారు. అదను చూసి వారి వద్దనున్న నగదు, మొబైల్ ఫోన్లు, లగేజీ మొత్తాన్ని అపహరించారు. కళ్లు తెరిచేలోపే చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితి ఏర్పడింది.



## వైకల్యం ఒకవైపు.. భాష సమస్య మరోవైపు

కుటుంబ యజమాని దివ్యాంగుడు కావడంతో, శారీరక ఇబ్బందుల మధ్య తన కుటుంబాన్ని కాపాడుకోలేక ఆయన పడిన తపన అక్కడి వారిని కలచివేసింది. సహాయం కోసం స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లినా 'భాష' వారికి సంకెళ్లు వేసింది. పోలీసులకు తెలుగు రాదు, వీరికి ఒడియా భాష తెలియదు. ఆకలితో ఏడుస్తున్న పసిపిల్లలు, కదలలేని స్థితిలో ఉన్న యజమాని.. ఆ పరాయి గడ్డపై ఏం చేయాలో తెలియక గంటల తరబడి కన్నీళ్లతో గడిపారు.

## ఆపన్న హస్తం అందించిన జనసేన నేతలు

ఈ హృదయ విదారక ఉదంతాన్ని గమనించిన ఒడిశాలోని స్థానిక తెలుగు వారు, వెంటనే జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల గాంధీ దృష్టికి తీసుకెళ్లారు. పరాయి రాష్ట్రంలో మన ప్రాంతం వారు, అందులోనూ ఓ దివ్యాంగుడి కుటుంబం ఇబ్బంది పడుతోందని తెలిసి ఆయన వెంటనే స్పందించారు.

అక్కల గాంధీ ఆదేశాల మేరకు జనసేన నాయకుడు బొలిశెట్టి శ్రీకాంత్, మైలవరం మండలం వెల్వడం గ్రామ పీఏసీఎస్ చైర్మన్ పురమా సతీష్‌లు తక్షణమే రంగంలోకి దిగారు. బాధితులకు అవసరమైన ఖర్చులు, భోజన వసతి కల్పించడమే కాకుండా, వారు సురక్షితంగా కొండపల్లి చేరుకోవడానికి అవసరమైన ప్రయాణ ఏర్పాట్లు అన్నీ దగ్గరుండి చూసుకున్నారు.

## మానవత్వానికి నిదర్శనం

ఆపదలో ఉన్నప్పుడు కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా స్పందించి, ఒక దివ్యాంగుడి కుటుంబాన్ని అక్కున చేర్చుకున్న నాయకుల తీరుపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. "మనుషుల మధ్య భాషలు వేరైనా.. మానవత్వానికి ఉండే భాష ఒక్కటే" అని ఈ ఘటన నిరూపించింది. చిన్నారులతో క్షేమంగా ఇంటికి చేరుకుంటున్న ఆ కుటుంబం తమకు సాయం చేసిన వారికి కన్నీటితో కృతజ్ఞతలు తెలుపుకుంది.

# సమాజంలో స్త్రీల అభివృద్ధికి జండర్ సమానత్వం ఆవశ్యం

### టి.ధనంజయ రెడ్డి




నేటి శుభోదయ, చిత్తూరు జిల్లా నగరి. తేదీ:11.03.2026. నారాయణవనంఅభివృద్ధి చెందుతున్న సమాజంలో స్త్రీలకు జండర్ సమానత్వం ఆవశ్యమని అందుకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సెర్ప్ సహాయ ప్రాజెక్టు అధికారి టి. ధనంజయ రెడ్డి పిలుపు నిచ్చారు. : నారాయణవనం మండల మహిళా సమాఖ్య కార్యాలయం లో బుధవారం జెండర్ మరియు ఎఫ్ ఎన్ హెచ్ డబ్ల్యు అంశాలపై వి ఓ సబ్ కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడశీ జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కుటుంబ స్థాయి నుంచి జండర్ సమానత్వం సాధించేందుకు ఆలోచన విధానంలో మార్పు రావాలన్నారు. ఏ మహిళ వేధింపులకు గురికాకుండా ఉండే విధంగా జాగ్రత్తలు తెలుసుకోవాలని తెలిపారు. అందుకే సంఘాలలో జెండర్ హెల్త్ పాయింట్ పర్సన్స్ ఎంపిక చేసుకొని వారికి ఎటువంటి సమస్యను




తెలుపవచ్చన్నారు. వారు పరిష్కరించని సమస్యలు వివో, ఎమ్మెస్ శాక్ కమిటీలకు తెలిపి పరిష్కరించుకొనవచ్చునని సూచించారు. మండల సమాఖ్యలో జెండర్ రిసోర్స్ సెంటర్ సేవలను అందుకోవాలని తెలిపారు. సమాన పనికి సమాన వేతనం, అన్ని రంగాల్లోనూ మహిళలకు భాగస్వామ్యం అందించాలన్నారు. ద్వారా మహిళల అపరిశుభ్రమైన నీరు, పారిశుద్ధ్యలోపంపై జరిగే నష్టాన్ని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత లేకుంటే జరిగే పరిణామాలని తెలుసుకోవాలని కోరారు. అన్ని గ్రామాలలో వాష్ కార్యక్రమాల నందు ముందు చూపుతో అవగాహన పొంది వ్యాధుల బారిన పడకుండా ఉండాలని తెలియజేశారు. పారిశుద్ధ్యంలో భాగంగా మరుగుదొడ్లు వాడటం, బహిరంగ మలమూత్ర విసర్జన సామాజిక దురాచారాన్ని గ్రామాలలో రూపుమాపాలని సూచించారు. సమతుల్య ఆహారం పొందుటకు ప్రతి మహిళ పౌష్టికాహారం పొందడం , పెరటి తోటల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, మిల్లెట్ ఎంటర్ప్రైన్ యువర్ గా తయారు చేయడం చేపట్టవలనన్నారు. సంఘాల సమావేశంలో జండర్, ఎఫ్ ఎన్ హెచ్ డబ్ల్యు పై అవగాహణ పొందే విధంగాను వి ఓ సబ్ కమిటీలు,వి ఓ ఓ బి, వి ఓ ఏ లు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఎం. ఎన్. రవి మాట్లాడుతూ శక్తి యాప్ మహిళలు ఉపయోగించుకోవాలని సూచించారు. డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించడమైనది. మహిళా కానిస్టేబుల్ డి. రూప మహిళ ఆత్మ రక్షణకు పోలీస్ శాఖ సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమశీలో ఏపిఎం టి. ధనంజయ రెడ్డి, ఏ ఎస్ ఐ ఎం ఎన్ రవి,సి సి లు అరుణ్ కుమార్, నాగేంద్ర రావు, రాజేశ్వరి, మహిళా కానిస్టేబుల్ డి. రూప, ఎం ఎస్ కార్యదర్శి శాంతి, అకౌంటెంట్ మల్లిక,వి ఓ ఏ లు,వి ఓ అధ్యక్షురాళ్ళు,సబ్ కమిటీ మెంబెర్లు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ తాడిపత్రి నియోజకవర్గ అధ్యక్షులు గా షేక్ షేక్షావలి ఎంపిక



యాడికి మార్చి 11 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ నేషనల్ ప్రెసిడెంట్ హాజీ మహమ్మద్ ముజాహిద్, నేషనల్ చైర్మన్ షోయబ్ యాడికి మండల కేంద్రానికి చెందిన షేక్ షేక్షావలిని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ తాడిపత్రి నియోజకవర్గ అధ్యక్షుడిగా బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా షేక్ షేక్షావలి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు తాడిపత్రి నియోజకవర్గ అధ్యక్షునిగా పదవి ఇచ్చినందుకు ఎల్లప్పుడూ తాడిపత్రి నియోజకవర్గ ప్రజల ,మండలాల ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని కచ్చితంగా పరిష్కరించే విధంగా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని షేక్షావలి తెలిపారు.

# పిన్నేపల్లి గ్రామం నీటి సమస్యపై అధికారులకు విన్నపం



యాడికి మార్చి 11 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: పిన్నేపల్లి గ్రామంలో నీటి సమస్యపై డిప్యూటీ ఎంపీడివో కి ఎమ్మార్పీఎస్ తాడిపత్రి నియోజకవర్గ కన్వీనర్ దేవరాజ్ మరియు మండల నాయకులు బుధవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది.గత సంవత్సరంలో నీటి కొరత ఉందని అనేకసార్లు స్పందన కార్యక్రమాల్లో, ఎంపీడీవో కార్యాలయంలోనూ అనేకసార్లు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అయితే వాటికి సంబంధించి కొన్ని నెలల కిందట గండికోట పైప్ లైన్ ని పిన్నేపల్లి కి ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ఎలాంటి మార్పు లేదు గండికోట లైన్ వేశారు కానీ రోజుకు ఒక గంట కూడ నీటిని వదలడం లేదు.ప్రతి సంవత్సరం వేసవి కాలం మొదలుకాగానే పిన్నేపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీవాసుల పరిస్థితి నీటి కోసం ఎదురుచూడమేనా ప్రభుత్వ అధికారులు గ్రామస్థాయిలో పరిశీలించి గతం నుంచి ఉన్న నీటి పైపులైను మరమ్మతులు చేయించి అలాగే పైప్లైన్లకు ఇప్పుడు కొత్తగా వేసిన గండికోట పైపులు కనెక్షన్ ఇవ్వాల్సిందిగా ఈ సమస్యలకు వెంటనే స్పందించాలని శాశ్వతంగా ఈ సమస్యను పరిష్కరించాలని ఎంఆర్పీఎస్ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాడిపత్రి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ దేవరాజ్ ,ఎమ్మార్పీఎస్ యాడికి మండల గౌరవ అధ్యక్షులు వెంగళ శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ యాడికి మండల ఉపాధ్యక్షులు చుట్ట నల్లప్ప , ఎమ్మార్పీఎస్ యాడికి మండల ప్రధాన కార్యదర్శి జానకి రాముడు తదితరులు పాల్గొన్నారు...

# మార్చి 17న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### --వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

తిరుమల, మార్చి 11 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) :తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మార్చి 19న ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మార్చి 17వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా జరుగుతుంది.కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా మార్చి 17న వీఐపీ బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. 16వ తేది ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవన్నారు. అదేవిధంగా మార్చి 19న ఉగాది ఆస్థానం సందర్భంగా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా విఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయశామని, ఈ కారణంగా మార్చి 18వ తేదిన విఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవని తెలిపారు.

# విజయవాడలో ఈనెల 16,న రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఇఫ్తార్

-రాష్ట్రంలోని అన్ని జిల్లాల కేంద్రాల్లో ఇఫ్తార్ ఏర్పాట్లు

-ఇఫ్తార్ ఏర్పాట్ల కోసం రూ. 1.50 కోట్లు విడుదల

అమరావతి, మార్చి11( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) పవిత్ర రంజాన్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల స్థాయిలో ఇఫ్తార్ ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రూ.1.50 కోట్లు నిధులను విడుదల చేసింది.ముస్లిం మైనారిటీల కు అత్యంత భక్తిశ్రద్ధలతో కూడిన రంజాన్ మాసంలో సాయంకాలం ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 16వ తేదీన రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఇఫ్తార్ కార్యక్రమాన్ని విజయవాడలో ఏ-కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించేందుకు నిర్ణయించారు. రాష్ట్రంలోని ఆయా జిల్లాల కలెక్టర్లు రానున్న 4, 5 రోజులలో జిల్లా స్థాయి ఇఫ్తార్ కార్యక్రమాన్ని వారికి అనువైన రోజున నిర్వహిస్తారు. ఇఫ్తార్ ను జిల్లాస్థాయిలో ఆయా జిల్లాల కలెక్టర్లు, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా , మనోరంజకంగా నిర్వహించాలని న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశించారు.రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కు రూ.75 లక్షలు విజయవాడ ఏ- కన్వెన్షన్ సెంటర్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేయబోయే రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కార్యక్రమానికి రూ. 75 లక్షలు మొత్తాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఇఫ్తార్ కోసం ప్రభుత్వం విడుదల చేసిన రూ. 1.50 కోట్లు మొత్తంలో రాష్ట్ర స్థాయి ఇఫ్తార్ నిర్వహణ కు పోను,మిగతా రూ. 75 లక్షలు మొత్తాన్ని జిల్లాల వారీగా కేటాయించి ఆయా జిల్లాల కలెక్టర్ల నేతృత్వంలో జిల్లాస్థాయిలో ఇఫ్తార్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. ఇఫ్తార్ నిర్వహణకు నిధులు కేటాయిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లకు, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులకు నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అప్పజెప్పడం జరిగిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. వివిధ వర్గాల ప్రజలు ఇఫ్తార్ కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా ప్రజలందరిలో మత సామరస్యం, సోదరభావం, ఐక్యతాభావం పెంపొంది, తద్వారా సమాజ పురోగతి మరింత ముందుకు సాగుతుందని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# 50 శాతం సబ్సిడీ తో పశువుల దాణా పంపిణి.




నేటి శుభోదయ వెలుగోడు:నంద్యాల జిల్లా ప్రతినిధి :వెలుగోడు పట్టణం నకు 1.5 టన్ను ,రేగడగూడూరు గ్రామానికి 1.5 టన్నులు, మోతుకూరు గ్రామానికి1.5 టన్ను,మండలానికి మొత్తము 4.5 టన్నుల దాన మంజూరైనట్లు పశు సంవర్ధక శాఖ ఏ. డి ఆకుల వెంకటేశ్వర్లు తెలిపారు. పశువైద్యశాల వెలుగోడు ఏ. డి ఆఫీస్ లో బుధవారం పాడిరైతులకు దాణా పంపిణి చేయడం జరిగింది.ఈ ధాణా పశువులకు వేయడము వలన పాల దిగిబడి పెరుగును. 50 కిలోల బస్తా ధర 1100.కాగా 50 శాతం సబ్సిడీ తో 550 రైతులు పొందవచ్చని అన్నారు.

# కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివ రావు మరణం పట్ల పులి శ్రీరాములు సంతాపం



ఏలూరు, నేటి శుభోదయ :కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివ రావు మరణం పట్ల కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ జనశిక్షణ సంస్థాన్ మాజీ డైరెక్టర్ మరియు కావూరి పీ ఆర్ వో గా 20 సంవత్సరాలు విధులు నిర్వహించిన పులి శ్రీరాములు తీవ్ర సంతాపం ప్రకటించారు.ప్రజా సేవారంగం లో అంకిత భావంతో పనిచేసిన గొప్ప నాయకుడిని కోల్పోవటం అత్యంత బాధాకరం అన్నారు. ప్రోగ్రేసీవ్ కన్ స్ట్రక్షన్స్ సంస్థ ను స్థాపించి వేలాది మందికి ఉపాధి చూపారని ,కావూరి ఫౌండేషన్ ద్వారా లక్ష మందికి పైగా యువతకు టైపు,కంప్యూటర్ విద్య లో ఉచిత శిక్షణ ఇచ్చారని,జనశిక్షణ సంస్థాన్ ద్వారా 50 వేల మంది మహిళలకు టైలరింగ్ ఎంబ్రాయిడరీ లో ఉచిత శిక్షణ ఇచ్చారని ఆయన తెలిపారు.సీనియర్ పార్లమెంటేరియన్ గా పార్లమెంట్ లో సమర్థవంతంగా తన గళం వినిపించారని అన్నారు. పేద,గొప్ప అనే తారతమ్యం లేకుండా అందరినీ సమానంగా చూసిన గొప్ప నాయకుడు కావూరి సాంబశివరావు అని పులి శ్రీరాములు నివాళులర్పించారు.



# కూటమిపై బురద జల్లడం మానుకో -జగన్ కు మంత్రి సవిత హెచ్చరిక

-=మోసాలకు, అబద్ధాలకు మారుపేరు నువ్వు, నీకు విజన్ లేదు.. రాష్ట్రం గురించి ఆలోచన లేదు

-ఉనికి కోసం వారాంతపు రాజకీయాలు



అమరావతి మార్చి 11 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) మోసాలకు, అబద్ధాలకు మారు పేరు జగన్ అని, ఆయనకు విజన్ లేదు, రాష్ట్రం గురించి ఆలోచన లేదని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత విమర్శించారు. ప్రజా సమస్యలపై చర్చిద్దామని సవాల్ చేసి పిలిచినా, జగన్ పారిపోయాడని, నాలుగు గోడల మధ్య కూర్చొని చంద్రబాబుపైనా, కూటమి ప్రభుత్వంపైనా బురద జల్లడం మానుకోవాలని, లేకుంటే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. తన రాజకీయ ఉనికి కోసం, జగన్ వీకెండ్ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. వారాంతపు రాజకీయాలు చేస్తూ, కాలం వెళ్లదీస్తున్నారని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో ఉద్యోగులపై అక్రమ కేసులు పెట్టి వేధించారన్నారు. ఆయన అసమర్థ పాలనతో వ్యవస్థలన్నీ ధ్వంసమయ్యాయని మండిపడ్డారు. ఆస్తుల కోసం తల్లిని, చెల్లిని ఇంటి నుంచి గెంటేసిన ప్రబుద్ధుడని మండిపడ్డారు. జగన్ హయాంలో మహిళలకు రక్షణ కరవైందన్నారు. హామీలిచ్చి మడమ తిప్పేసిన చరిత్ర ఆయనదన్నారు. మెగా డీఎస్సీ, సీపీఎస్ రద్దు, సంపూర్ణ మద్యపాన నిషేధం ఇలా ఎన్నో హామీలిచ్చి ముఖం తిప్పేశారన్నారు. ఇంట్లో ఎందరు బిడ్డలు ఉంటే అందరికీ అమ్మఒడి పథకం ఇస్తామని చెప్పి జగన్ దంపతులు మోసం చేశారన్నారు. బీసీ బిడ్డలకు రూ.110 కోట్ల డైట్ బిల్లులు, కాస్మెటిక్ ఛార్జీలు చెల్లించకుండా జగన్ ప్రభుత్వం బకాయిలు పెడితే, కూటమి ప్రభుత్వం రాగానే ఆ బకాయిలన్నింటినీ చెల్లించిందని గుర్తుచేశారు. కరెంట్ ఛార్జీలు, బస్సు ఛార్జీలను జగన్ పెంచితే, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తూ, ట్రూడౌన్ పేరుతో ఛార్జీలు తగ్గించిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు. జగన్ తండ్రి కంప్యూటర్లు కూడు పెడతాయా..? అని ఆనాడు విమర్శిస్తే... ఈనాడు పిల్లలు కనడమెందుకు...? అని ఆయన అంటున్నారన్నారు. చంద్రబాబు విజన్ వల్లే నేడు ఐటీలో తెలుగు రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయన్నారు. జనాభా భారం కాదు...భాగ్యం... అని తమ నాయకుడు సీఎం చంద్రబాబు నమ్మిన సిద్ధాంతమన్నారు. జనాభే ఆస్తి అని నిపుణులు సైతం వ్యాఖ్యానిస్తున్నారన్నారు. జగన్ విజన్ లేదు, రాష్ట్రం గురించి ఆలోచనే లేదన్నారు. 5 ఏళ్లలో దోచుకోవడమే పనిగా జగన్ పాలన సాగిందని, ఆనాడు ఆయన చేసిన పాపాలే నేడు శాపాలుగా మారాయని అన్నారు. ఇప్పటికైనా నాలుగు గోడల మధ్య కూర్చొని చంద్రబాబుపైనా, కూటమి ప్రభుత్వంపైనా బురద జల్లడం మానుకోవాలని మంత్రి సవిత హితవు పలికారు.

# ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇవ్వాలి.



నేటి శుభోదయ వెలుగోడు: నంద్యాల జిల్లా ప్రతినిధి :దరఖాస్తు చేసిన ప్రతి వ్యక్తికి ఇళ్ల స్థలాలు చూపించాలని, పక్కా గృహాలు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని , అర్హులైన వారికి పెన్షన్స్ ఇవ్వాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఏ. రాజశేఖర్,పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ కోరారు.సిపిఎం పార్టీ కమిటీ బృందం ఆధ్వర్యంలో బుధవారం వేల్పనూరు లో ఎం ఎల్ ఏ బుడ్డా రాజశేఖర్ రెడ్డి అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క అర్జీదారునికి ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని, ఇల్లు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు ఇవ్వడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సమస్య పరిస్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఏ. రాజశేఖర్, ఏ. రణధీర్ లు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇసుక, ఇనుము, సిమెంట్, ధరలు పెరగడం వలన ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని పేద, మధ్యతరగతి కుటుంబాలు చిన్న చిన్న గదిలో నివాసం ఉంటూ ఇబ్బందులకు గురవుతున్నారని , కూటమి ప్రభుత్వం క్యాబినెట్లో ఇంటి స్థలాల పంపిణీ చేయడానికి అంగీకారం తెలిపింది అన్నారు. తక్షణమే ఇంటి స్థలాలకు దరఖాస్తులు చేసుకున్న వారికి సర్వే చేయాలని అర్హుల జాబితాను ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఆత్మకూరు పట్టణంలో 2001, 2003లో దుద్యాల రోడ్డు, చక్రం హోటల్ వెనుక, మైనార్టీ కాలనీలో పట్టాలు వచ్చి నేటికీ స్థలాలు రానివారు అనేక మంది ఉన్నారని వారికి కూడా ఇళ్లస్థలాలు ఇవ్వాలని, జగనన్న కాలనీలలో ఇళ్ల స్థలాలు వచ్చి హైవేలో స్థలాలు కోల్పోయిన వారికి నేటికి స్థలాలు చూపించలేదని వారికి స్థలాలు చూపించాలని, ప్రభుత్వ స్థలాల్లో అనేక సంవత్సరాల నుంచి కాపురం ఉంటున్న పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి. రామ్ నాయక్,ఏ సురేంద్ర,వీరన్న, షైక్ ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పండుగగా మొల్ల జయంతి

-ఈ నెల 13న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహణ

-విజయవాడలో రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవం

-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



అమరావతి, మార్చి 11( అజయ్ నారగాని -నేటి శుభోదయ ) మొట్టమొదటి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్ల(మొల్లమాంబ) జయంతిని ఈ నెల 13న రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె వెల్లడించారు. కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ(మొల్ల) తెలుగుజాతి గర్వించదగ్గ రచయిత్రి అని కొనియాడారు. నన్నయ్య ఆదికవి అయితే ఆది కవయిత్రి మొల్ల అని కీర్తించారు. సంస్కృతంలోని వాల్మీకి రామాయణాన్ని తెలుగు భాషలోకి అనువదించారన్నారు. మొల్ల రచించిన ఆ రామాయణం మొల్ల రామాయణంగా ప్రఖ్యాతిగాంచిందన్నారు. మొల్ల స్వస్థలం కడప జిల్లా గోపవరం గ్రామవాసి అని తెలిపారు. 16వ శతాబ్దానికి చెందిన మొల్ల సామాన్యమైన కుమ్మరి కుటుంబంలో జన్మించారన్నారు. తెలుగు సాహిత్యానికి మొల్ల చేసిన సేవలు అభినందనీయమన్నారు. మొల్ల రాష్ట్ర స్థాయి జయంతిని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలోనూ మొల్ల జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వుల్లో కూటమి ప్రభుత్వం పేర్కొందన్నారు. మొల్ల జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నిర్ణయించడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.దమంత్రి సవితకు ఆహ్వానం ఈ నెల 13న మొల్లమాంబ రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవాన్ని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా రాష్ట్ర స్థాయి మొల్ల జయంతి కార్యక్రమంలో హాజరుకావాలంటూ రాష్ట్రబీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవితను రాష్ట్ర కుమ్మరి, శాలివాహన డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ ఆహ్వానించారు. ఈ మేరకు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి ఆయన ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఏలూరు కలెక్టరేట్ ముందు కోకో రైతుల ధర్నా

- ఉద్యాన శాఖ కార్యాలయం వరకు ర్యాలీ

- కోకో గింజలు ధర తగ్గింపుపై కోకో కాయలతో నిరసన

- కంపెనీలు, ప్రభుత్వ తీరుపై కోకో రైతుల ఆగ్రహం

కోకో గింజలకు ప్రైస్ పాలసీ - ప్రైస్ ఫార్ములా - ప్రైస్ నిర్ణయం వెంటనే ప్రకటించాలి

- విదేశీ కోకో గింజల దిగుమతులు నిలుపుదల చేయాలి

- రైతులు వద్దనున్న కోకో గింజలు వెంటనే కొనుగోలు చేయాలి

- ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర నాయకులు డిమాండ్



ఏలూరు, నేటి శుభోదయ ::: ఆయిల్ పామ్ గెలలకు మాదిరిగా కోకో గింజలకు ప్రైస్ పాలసీ, ప్రైస్ ఫార్ములా, ప్రైస్ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో ఏలూరు కలెక్టరేట్ ముందు కోకో రైతులు ధర్నా నిర్వహించారు. కంపెనీలు ఇష్టారాజ్యంగా కోకో గింజల ధర తగ్గించివేయడం పట్ల కోకో రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు. కంపెనీలు, ప్రభుత్వ తీరుపై కోకో కాయలతో నిరసన వ్యక్తం చేశారు. ఏలూరు కలెక్టరేట్ నుండి ఉద్యాన శాఖ జిల్లా అధికారి కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. కోకో గింజలకు ధరల పాలసీ ప్రకటించాలని, విదేశీ కోకో గింజలు, కోకో ఉత్పత్తుల దిగుమతులు అరికట్టాలని, కోకో రైతుల సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. ఈ ధర్నాకు ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్ ధర తగ్గిందని కోకో గింజల ధరను కంపెనీలు రోజు రోజుకి తగ్గించి వేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సంవత్సరం అంతర్జాతీయ మార్కెట్ లో కిలో కోకో గింజలకు రూ.900లు రైతులకు చెల్లించలేదని, గత ఏడాది రూ.500 కోట్లకు పైగా కోకో రైతులు నష్టపోయారని గుర్తు చేశారు. ఈ ఏడాది జనవరిలో సీజన్ కిలో గింజలకు రూ.400లకు ధర ప్రకటించి క్రమంగా ప్రస్తుతం రూ.300లకు తగ్గించి వేశారని, ఇప్పుడు కంపెనీలు అంతర్జాతీయ మార్కెట్ ధర కోసం మాట్లాడుతున్నాయని విమర్శించారు.రాష్ట్రంలో సుమారు 80 వేల ఎకరాలలో కొబ్బరి, ఆయిల్ పామ్ అంతర పంటగా కోకో సాగు చేస్తూ ఎంతో కష్టపడి రైతులు కోకో గింజలు ఉత్పత్తి చేస్తున్నారని అన్నారు. మన దేశ అవసరాలలో 20 శాతం మాత్రమే ఇక్కడ కోకో గింజలు ఉత్పత్తి ఉందని,80 శాతం దిగుమతి చేసుకుంటున్న పరిస్థితులు ఉన్నాయన్నారు.2024 సంవత్సరం లో అంతర్జాతీయ మార్కెట్ ధర ప్రకారం కిలో కోకో గింజలకు అత్యధికంగా రూ.1040/- వరకు ధర పెరిగిందన్నారు.ఆ సంవత్సరం సరాసరి ధర రైతుకు కిలోకు రూ.750/- వరకు వచ్చిందన్నారు. ప్రస్తుతం కంపెనీలు సిండికేట్ గా మారి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని చెప్పారు. ఏలూరులో జరిగిన కోకో కాంక్లేవ్ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం ఆయిల్ పామ్ గెలల మాదిరిగా కోకో గింజలకు ప్రైస్ పాలసీ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నానుద్దేశించి ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోళ్ళ వెంకట సుబ్బారావు, ఉప్పల కాశీ, పానుగంటి అచ్యుతరామయ్య, నాయకులు రుద్రరాజు సుబ్బరాజు, దేవరపల్లి సత్యనారాయణ, మోరంపూడి సుబ్రహ్మణ్యం,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, ప్రాంతీయ కొబ్బరి రైతుల సంఘం ఉపాధ్యక్షులు మున్నంగి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది నుండి ధర పాలసీ ప్రకటించి ఫార్ములా రూపొందించి ధర నిర్ణయిస్తామని ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వ హామీని వెంటనే అమలు చేయాలన్నారు. హామీ ఇవ్వడం జరిగింది. ప్రైస్ పాలసీ లేకపోవడంతో కంపెనీలు రైతులను మోసాలకు గురి చేసి నిలువునా దోచుకుంటున్నాయని విమర్శించారు. తక్కువ ధర ఇస్తున్నాయి. రైతుల నుండి సక్రమంగా కోకో గింజలు కంపెనీలు కొనుగోలు చేయడం లేదన్నారు. రైతుల వద్ద వందల టన్నుల కోకో గింజలు నిల్వ ఉన్నాయని, ఈ కోకో గింజలు కొనుగోలుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రైస్ పాలసీ కమిటీలో కోకో రైతులకు తగిన ప్రాతినిధ్యం కల్పించలేదని, కోకో రైతులు తమ అభిప్రాయాలను అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైస్ పాలసీ కమిటీ లోకి కోకో రైతులకు తగిన ప్రాతినిధ్యం




అన్ని జిల్లాల నుండి కల్పించాలని కోరారు.కేంద్ర సిపిసిఆర్ఐ కోకో పరిశోధన కేంద్రాన్ని, కోకో బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కిలో కోకో గింజలకు రూ.500 ధర కల్పించాలన్నారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, జిల్లా ఉద్యాన అధికారి షాజా నాయక్ లకు కోకో రేతులు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం నాయకులు కె.సతీష్ బాబు,పి.పెదవీరాజు,ఎలిశెట్టి సోమరాజు, ఎన్.వి.సత్యనారాయణ, బి.బలరామకృష్ణంరాజు, డి.శ్రీనివాస్, మన్నే సాయిబాబు, కె.రామిరెడ్డి, వంకినేని లక్ష్మీనారాయణ తదితరులు మాట్లాడారు. ఏలూరు జిల్లాతో పాటు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి,కోనసీమ, కృష్ణా,ఎన్టీఆర్ జిల్లాల నుండి వచ్చిన కోకో రైతులు పాల్గొన్నారు.

# రైతుల పేరుతో జగన్ అబద్ధాల రాజకీయాలు

-రైతుల కష్టాలపై రాజకీయాలు చేయొద్దని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరిక

-రైతుల కోసం పనిచేయని వారు ఇప్పుడు విమర్శలా? అంటూ మండిపాటు

-రైతన్నల పేరుతో జగన్ రాజకీయ డ్రామాలు ఇక సాగవు

-రైతుల్ని మోసం చేసిన చరిత్ర జగన్‌ది

మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజం



అమరావతి, మార్చి 11( అజయ్ నారగాని - నేటి శుభోదయ) రాష్ట్రంలో వ్యవసాయం, రైతుల సమస్యలపై ఎమ్మెల్యే వైఎస్ జగన్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరితమైనవని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా మండిపడ్డారు. రైతుల పేరుతో అబద్ధాలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించడం జగన్‌కు అలవాటైపోయిందని ఆయన ఓ ప్రకటనలో ఘాటుగా విమర్శించారు. గత ఐదేళ్లలో రైతు భరోసా పేరుతో పెద్ద పెద్ద మాటలు చెప్పిన జగన్, తన పాలనలోనే రైతులకు ఇవ్వాల్సిన అనేక చెల్లింపులను నిలిపివేసిన విషయం ప్రజలు మరిచిపోలేదని మంత్రి అన్నారు. ఇప్పుడు అదే విషయంపై నైతిక హక్కు ఉన్నట్లు మాట్లాడటం జగన్ రాజకీయ కపటత్వానికి నిదర్శనమన్నారు. రైతులకు న్యాయం చేయడంలో కూటమి ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు సాగుతోందని చెప్పారు.గత ప్రభుత్వ కాలంలో రైతు భరోసా పేరుతో రాష్ట్రం రూ.13,500 ఇస్తామని ప్రకటించినప్పటికీ రాష్ట్రం నుంచి కేవలం రూ.7,500 మాత్రమే ఇచ్చి, కేంద్రం ఇచ్చిన రూ.6,000ను కలిపి మొత్తం రాష్ట్రం ఇచ్చినట్లుగా ప్రకటించారని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం సంవత్సరానికి రూ.20,000ను మూడు విడతలుగా అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే రెండు విడతలుగా మొత్తం రూ.6,309.44 కోట్లు రైతు కుటుంబాలకు పంపిణీ చేశామని, ఈ నెల 13వ తేదీన మూడో విడత నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు. పంట బీమా ప్రీమియం చెల్లింపుల విషయంలో జగన్ వాస్తవాలను పూర్తిగా వక్రీకరిస్తున్నారని మంత్రి విమర్శించారు. గత ప్రభుత్వ కాలంలో బీమా ప్రీమియంలు చెల్లించకపోవడంతో మూడు సీజన్లకు సంబంధించిన రూ.1,990.06 కోట్ల ఆర్థిక భారం ప్రస్తుత ప్రభుత్వంపై పడిందని ఆయన వెల్లడించారు. ఇటీవల సంభవించిన తుఫాన్లకు సంబంధించి ప్రభుత్వం వెంటనే స్పందించి ఇప్పటికే రూ.25 కోట్లు, రూ.34 కోట్లు, రూ.310 కోట్ల వరకు రైతులకు నష్టపరిహారం చెల్లించిందని తెలిపారు. ఇటీవల వచ్చిన మొందా తుఫాన్‌కు సంబంధించిన నష్టాల సర్వే పూర్తయిందని, కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కూడా నష్టపరిహారం అందజేస్తుందని మంత్రి పేర్కొన్నారు.202526 సంవత్సరానికి ప్రభుత్వం రూ.300 కోట్లు బడ్జెట్‌లో కేటాయించినప్పటికీ రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే సుమారు రూ.588 కోట్ల వరకు ఖర్చు చేసినట్లు మంత్రి వెల్లడించారు. 201924 మధ్య రూ.2,140 కోట్ల బడ్జెట్ కేటాయించి కేవలం రూ.1,475 కోట్లు మాత్రమే ఖర్చు చేసి రూ.7,700 కోట్లు ఖర్చు చేసినట్లు తప్పుడు ప్రచారం చేశారని మంత్రి విమర్శించారు. మిర్చి, శనగ, మొక్కజొన్న, అరటి పంటల ధరల విషయంలో కూడా జగన్ రాజకీయ నాటకం ఆడుతున్నారని అచ్చెన్నాయుడు విమర్శించారు. రైతులకు కనీస మద్దతు ధరలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా, వాటిని ఉద్దేశపూర్వకంగా పట్టించుకోకుండా ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. రైతులకు మేలు చేశామని చెప్పుకునే జగన్ పాలనలోనే వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్నదని మంత్రి గుర్తు చేశారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా ఇప్పుడు మాట్లాడటం రాజకీయ స్వార్థమే తప్ప రైతుల పట్ల చిత్తశుద్ధి కాదన్నారు. రైతుల పేరుతో అబద్ధాల ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టే రోజులు పోయాయని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. అసత్య ప్రచారాలకు రైతులు కూడా సమాధానం చెబుతారని ఆయన స్పష్టం చేశారు. 2014 నుండి2019 మధ్యకాలంలో 6.58 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 5.92 లక్షల మంది రైతులకు బిందు, తుంపర్ సేద్యాన్ని రూ 2786 కోట్లతో అమలు చేయడం జరిగింది. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో 2.94 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో రూ 1984 కోట్ల వ్యయంతో ఈ పథకాన్ని అమలు చేశారు. ఐదు సంవత్సర కాలంలో రెండు సంవత్సరాలు 2020-22 సంవత్సరాలలో ఈ పథకం అమలను పూర్తిగా నిలిపివేశారు.అంతేకాకుండా ఈ పథకం అమలకు సంబంధించి రూ 1166 కోట్లు బకాయిలను మిగిల్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు 2.33లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 2.10 లక్షల మంది రైతులకు, మైక్రో ఇరిగేషన్ పథకాన్ని రూ 1857 కోట్లు వెచ్చించి విస్తరించడం జరిగింది .వరి పంటకు ఇన్‌పుట్ సబ్సిడీని రూ.17,000 నుంచి రూ.25,000కు కూటమి ప్రభుత్వం పెంచిందని చెప్పారు. జూన్ 2024 నుంచి ఇప్పటివరకు సుమారు 2 లక్షల మంది రైతులకు రూ.310 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీగా అందించామని వెల్లడించారు. గత ప్రభుత్వ కాలంలో ఆత్మహత్యలు చేసుకున్న 81 మంది రైతుల కుటుంబాలకు చెల్లించకుండా మిగిలిపోయిన రూ.5.67 కోట్ల నష్టపరిహారాన్ని కూడా ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. అదేవిధంగా మరో 214 మంది రైతుల కుటుంబాలకు రూ.14.98 కోట్ల నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఉద్యానవన పంటలు ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు కూడా రూ.50 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీగా అందించామని చెప్పారు. అదేవిధంగా గతంలో సాంకేతిక కారణాలతో మిగిలిపోయిన 1.21 లక్షల మంది రైతులకు రూ.147.34 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ విడుదలకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని మంత్రి వెల్లడించారు. అరకు ప్రాంతంలోని కాఫీ తోటల్లో కాఫీ బెర్రీ బోరర్ వ్యాధి వలన నష్టపోయిన 81 మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీగా రూ.7,23,825 ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు.

# ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి చేతులు మీదగా కోరుకొండలో హెచ్.వి.పి. వాక్సినేషన్ కార్యక్రమం...



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్.వి.పి. వాక్సినేషన్ కార్యక్రమం స్థానిక శాసన సభ్యులు బత్తుల బాలరామకృష్ణ, తూర్పు గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, కూటమి నాయకులు సమక్షంలో లాంచనం గా ప్రారంభించారు. వైద్యధికారి జ్ఞానచంద్ర మాట్లాడుతూ.. వాక్సిన్ బాలికలు వేయించుకోవడంతో సర్వేకల్ కాన్సర్ నుండి రక్షణ పొందు తారన్నారు, ఇది 14 ఏళ్ళు పైన మరియు 15 ఏళ్ళు లోపులో ఉన్న బాలికలు మాత్రమే అర్హులు అని, 01-03-2011 నుండి 28-02-2012 మధ్యలో పుట్టిన వారికి మాత్రమే వాక్సిన్ వెయ్యాలని, వీరికి మాత్రమే కంప్యూటర్ సర్టిఫికెట్ వస్తుంది అని తెలిపినారు. నిబంధనలు ప్రకారం తల్లి దండ్రులు అనుమతి ఉంటేనే వాక్సిన్ వెయ్యడం జరుగుతుందన్నారు. ఇది ఫిబ్రవరి 28 న మన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభిచినారు. మన రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం ఈరోజు ప్రారంభిచడం జరిగింది. హెచ్.వి.పి



వాక్సినేషన్ కార్యక్రమం కేంద్రం - రాష్ట్ర ప్రభుత్వం లు ఉమ్మడి గా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. తల్లి దండ్రులు అపోహలు పెట్టుకోకుండా తమ పిల్లలు కు రక్షణ గా ఈ వాక్సిన్ వేయించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, అధికారులు, ఎన్. జి.ఓ. సంస్థలు, బాలికల తల్లి దండ్రులు, ప్రజలు -ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# గ్యాస్ వినియోగదారులు ఆందోళన చెందవద్దు

-గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

-తాసిల్దార్లు...గ్యాస్ డీలర్లతో సమావేశమైన ఎమ్మెల్యే రాము బ్లాక్ మార్కెట్ ను ఉపేక్షించం -ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ, మార్చ్ 11( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గుడివాడ నియోజకవర్గంలో గృహ అవసరాలకు సరిపడినంత గ్యాస్ అందుబాటులో ఉందని, ప్రజలెవరు ఆందోళన చెందనవరం లేదని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. అపోహలతో అవసరం లేని ఓవర్ గ్యాస్ బుకింగ్ లను చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గుడివాడ పట్టణం ప్రజా వేదిక కార్యాలయంలో నియోజకవర్గంలోని తాసిల్దార్లు, గ్యాస్ డీలర్లతో బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే రాము సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా డిపోలలో గ్యాస్ నిల్వలు, ప్రస్తుత పరిస్థితులను ఎమ్మెల్యే రాము అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతోనే కమర్షియల్ బుకింగ్స్ నిలిపివేశామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం డొమెస్టిక్ బుకింగ్లకు ఇబ్బంది లేదన్న డీలర్లు, పలు సమస్యలను ఎమ్మెల్యే రాముకు తెలిపారు.ఎట్టి పరిస్థితుల్లో బ్లాక్ మార్కెట్ ను ప్రోత్సహించే ప్రసక్తి లేదని, ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. సమస్యలు ఎదురైతే డీలర్లు, అధికారులు మా దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ యుద్ధభయంతో వదంతులు నమ్మి వినియోగదారుల అవసరం లేకుండా బుకింగ్లు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతానికి డొమెస్టిక్ గ్యాస్ కొరత లేదని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. గ్యాస్ సమస్యలపై ఐ. వి. ఆర్. ఎస్. కాల్స్ ద్వారా ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతోనే కమర్షియల్ సిలిండర్ల సరఫరా నిలిపివేసినట్లు ఆయన వెల్లడించారు.అందుబాటులో ఉన్న కమర్షియల్ గ్యాస్ సరఫరా అవుతుందని, హోటళ్ల నిర్వాహకులు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే రాము సూచించారు.గుడివాడ, గుడ్లవల్లేరు, నందివాడ తాసిల్దార్లు కిరణ్ కుమార్, లోకరాజు, గురుమూర్తి రెడ్డి, గుడివాడ నియోజకవర్గం పరిధిలోని వివిధ ఏజెన్సీల గ్యాస్ సరఫరా డీలర్లు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## 13న కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలో
# ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

– సూరంపల్లి వేదికగా 'అన్నదాత సుఖీభవ' మూడో విడత నిధులను విడుదల చేయనున్న సీఎం

– సూరంపల్లిలో సభా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, జిల్లా అధికారులు

అమరావతి, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 13వ తేదీన కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. అన్నదాత సుఖీభవ పథకం మూడో విడత నిధులను పీఎం – కిసాన్ నిధులతో కలిపి గన్నవరం మండలం సూరంపల్లి గ్రామం నుండి విడుదల చేయనున్నారు. ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లను ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి, ఆర్డీఓ బాలసుబ్రమణ్యం, జాయింట్ కలెక్టర్ నవీన్ , జిల్లా ఎస్పీ విద్యాసాగర్ , ఎంఆర్ఓ శివయ్య ఇతర జిల్లా అధికారులతో కలిసి బుధవారం క్షేత్రస్థాయి లో పరిశీలించారు. అధికారులు సమన్వయంతో పని చేసి ఎటువంటి లోటు జరగకుండా చూడాలని సూచించారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో సభకు వచ్చే వారికీ మంచినీరు అందించాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అస్సాంలోని గౌహతి లో ప్రధానమంత్రి కిసాన్ నిధులను విడుదల చేసిన అనంతరం, ముఖ్యమంత్రి చంద్రబాబు గన్నవరం మండలం సూరంపల్లి వేదికగా రాష్ట్రంలోని 46.80 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 2,808 కోట్లు నేరుగా జమ చేస్తారని తెలిపారు. రైతులకు కేంద్రం ఇచ్చే రూ. 2,000లకు రాష్ట్ర ప్రభుత్వం మరో రూ. 4,000 కలిపి మొత్తం రూ. 6,000 లను ఈ విడతలో అందజేస్తోందని వివరించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గన్నవరం వేదికగానే చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసారని అన్నారు. గతంలో కేంద్ర మంత్రి అమిత్ షా తో కలిసి చంద్రబాబు ఎన్డీఆర్ఎఫ్ భవన ప్రారంభోత్సవానికి ఇక్కడికే వచ్చారని యార్లగడ్డ గుర్తుచేశారు. ఇప్పుడు మూడో విడత నిధుల విడుదల కోసం మళ్ళీ సూరంపల్లి గ్రామానికి రావడం యాదృచ్ఛికమని, ఇది నియోజకవర్గ ప్రజల అదృష్టమని ఆయన పేర్కొన్నారు. గతంలో మొదటి విడత ప్రకాశం జిల్లా దర్శిలో, రెండో విడత కడప జిల్లా కమలాపురంలో జరగ్గా, ఇప్పుడు మూడో విడత కృష్ణా జిల్లా గన్నవరంలో జరగనుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ రైతుల సంక్షేమం కోసం భారీ నిధులు కేటాయించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలపడానికి రైతులందరూ భారీగా తరలిరావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ విజయవంతం కోసం నీటి సంఘాల అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మన్లు, పాల కేంద్రాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి, ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలుకుతామని కార్యక్రమాన్ని దిగ్విజయం చేస్తామని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, గుడివాడ ఆర్డిఓ బాలసుబ్రమణ్యం, డిఎంహెచ్ఓ డాక్టర్ యుగంధర్, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సతీష్, ఆర్టీవో ఎన్ యు ఎన్ ఎస్ శ్రీనివాసరావు, జిల్లా అగ్నిమాపక అధికారి ఏసురత్నం, డీఎస్ఓ మోహన్ బాబు, డిపిఓ అరుణ, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్ డి.ఎస్.పి శ్రీనివాసరావుతదితర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డొకేశ్వర్ మండలంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆరోగ్య కార్యక్రమం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్

11 నేటి శుభోదయ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ఆరోగ్య కార్యక్రమం డొంకేశ్వర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించడం జరిగింది.డొంకేశ్వర్ మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమకున్న సమస్యలను డాక్టర్లకు తెలియజేసి వైద్యం చేయించుకున్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ రవీందర్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మన డొంకేశ్వర్ లో కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని,దీనిలో భాగంగా ఆరు స్పెషలిస్ట్ డాక్టర్లు పీడియాట్రిక్స్,గైనకాలజిస్ట్,ఆర్థోపెడిక్,డెంటిస్ట్,ఈ ఎన్ టి,జనరల్ ఫిజీషియన్ ఈ ఆరు విభాగాలు వచ్చి ఇక్కడ సేవలు అందిస్తున్నారు కాబట్టి డొంకేశ్వర్ మండల చుట్టుపక్కల గ్రామాలు దీని సద్వినియోగం చేసుకోవాలని ట్రీట్మెంట్ ఇక్కడ ఉంటే ఇక్కడ లేకుంటే మన నిజామాబాద్ జిజిహెచ్ లో పూర్తిస్థాయి ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. స్పెషలిస్ట్ వైద్యులు 1.డా.అశ్విని – గైనకాలజీ 2.డా.తేజస్విని – పీడియాట్రిక్స్ 3.డా.ప్రియదర్శి – నేత్ర వైద్యం 4.డా.సతీష్ కుమార్ ఆర్థోపెడిక్స్ 5.డా.సాహిల్ డెంటల్ 6.డా.గౌతమి – జనరల్ మెడిసిన్ ఇక్కడ వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో డొంకేశ్వర్ మండల సర్పంచ్ బైండ్ల అనితశ్రీనివాస్,ఉప సర్పంచ్ దడిగే సాయన్న,గ్రామ వి డి సి సభ్యులు గోక గంగారెడ్డి,గైని లింగం,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం

బైరాగిగూడా గ్రామ సర్పంచ్ పల్స కృష్ణ గౌడ్

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 11:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలోని బైరాగి గూడా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ. ..ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా.. గ్రామంలో డంపింగ్ యార్డ్ సుప్రపరచడం చెట్ల పెంపకాలను పరిశీలించారు తడి చెత్త పొడి చెత్త గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పల్స కృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధులను దరిచేరకుండా వార్డును అభివృద్ధి పరచుకోవాలని ప్రజలను కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో వార్డు సభ్యులు యాచారం లత, ఎలిమినేటి వినోద, ఇసంపాలి మంజుల, దేవేందర్, కిరణ్, ఇమ్రాన్, భగవత్, గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ బాబు, వాటర్ లైన్మెన్ యాచారం అనిల్, గ్రామ పెద్దలు గ్రామ సిబ్బంది యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఐఎన్టియుసి కార్మిక శాఖ విభాగం కందుకూర్ మండల్ అధ్యక్షునిగా గాదె కుమార్

కార్మికుల సమస్యలపై పోరాటం చేయాలి: కేఎల్ఆర్

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 11:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ ఆఫీస్ వద్ద కేఎల్ఆర్ మాట్లాడుతూ....పారిశ్రామిక అభివృద్ధితోపాటు... కర్షకుల బాగోగులు చూసినప్పుడే రాష్ట్రం, దేశాభివృద్ధి జరుగుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.కందుకూరుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె కుమార్ కు మండల ఐఎన్టియుసి కార్మిక శాఖ విభాగం అధ్యక్షుల నియామక పత్రాన్ని ఆయన అందజేశారు.మహేశ్వరం నియోజకవర్గం ఐఎన్టీయూసీ అధ్యక్షులు నడికుడి శివ ఆధ్వర్యంలో తుక్కుగూడ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కె ఎల్ ఆర్ మాట్లాడారు.కేంద్రం రూపొందించిన కొత్త చట్టాలతో కార్మికుల భద్రత, ప్రాణ, ఆరోగ్యానికి రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల చట్టాలు, రక్షణపై అవగాహన పెంచుకోవాలని నూతనంగా ఎన్నికైన ఐఎన్టియుసి నాయకులకు లక్ష్మారెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం, కందుకూరు మండలాల నాయకులు పాల్గొన్నారు.

## నందుపల్లిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సర్పంచ్ దేశపాగ నరసింహ

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 11:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం నందు పల్లి గ్రామ పంచాయతీలో ప్రజల కనీస సౌకర్యాలైన పారిశుధ్యం, నీటి సరఫరా, విద్యుత్ దీపాల పనితీరు మెరుగు పరచడం ద్వారా వార్డుల వారీగా సమస్యలు పరిష్కరిం చేందుకు యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ ప్రారంభించిందనీ మహేశ్వరం మండలం నందుపల్లి గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ పేర్కొన్నారు. బుధవారం ప్రజాపాలన ప్రతి ప్రణాళిక ప్రభుత్వ కార్యక్రమంలలో తదితర గ్రామ వార్డు సభ్యులతో కలిసి గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ప్రకృతి పల్లెవనం, అదేవిధంగా రోడ్లు, వీధులు అనేక వాడల్లో పెద్ద ఎత్తున పరిశుద్ధ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. బడి గుడి పరిసరాల్లో కూడా ముమ్మర పరిశుద్ధ కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. అదే విధంగా గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక చర్యలలో భాగంగా అన్ని వార్డులలో ముమ్మర చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు 99 రోజుల స్పెషల్ డ్రైవ్ చేప డుతుండగా, శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలో ప్రణాళిక అమలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ షేక్ ఎజాస్, వార్డు సభ్యులు కల్వకోల్ మహేందర్, రంగుల రవి, ఆకన్పల్లి రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి ఎస్ జానయ్య, పంచాయతీ కార్మిక సిబ్బంది గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున ఈ యొక్క అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు అని పత్రిక విలేకరులకు తెలియజేశారు

## కొండారెడ్డిపల్లిలో పాడి పశువులకు గాలికుంటు నివారణ టీకాల పంపిణీ

కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో పాడి పశువులకు గాలికుంటు రోగాల నివారణ కోసం టీకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పల్లె ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో మండల పశువైద్యాధికారి డా. నివేదిత నిర్వహించారు. ఈ సందర్భంగా డా. నివేదిత మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వంటి అంటువ్యాధులు రాకుండా ఉండేందుకు ముందస్తుగా టీకాలు వేయించడం చాలా అవసరమని తెలిపారు. ఇలా టీకాలు వేయడం వల్ల పశువులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు పాడి రైతులకు ఆర్థిక నష్టం తగ్గుతుందని చెప్పారు. గ్రామ సర్పంచ్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ రైతులు తమ పశువుల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి ప్రభుత్వ పశువైద్య శాఖ నిర్వహించే టీకా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ రాజు, దేవాదాయ కమిటీ చైర్మన్ కుమ్మరి సత్యనారాయణ, బుర్రి మల్లేష్ గౌడ్, పల్లె సంపత్ కుమార్, గ్రామపంచాయతీ సెక్రటరీ స్వరూప్ కుమార్, జేబీవో రాజీవ్ పైలట్, లైవ్ స్టాక్ అసిస్టెంట్లు రాజు, సామయ్య, స్వప్నతో పాటు పలువురు పాడి రైతులు పాల్గొన్నారు.

# కక్షి దారులకు సత్వర న్యాయమే లోకఅదాలత్ ల ముఖ్య ఉద్దేశం

–మార్చి 14న దేశవ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్

–కృష్ణా జిల్లా జడ్జి జి. గోపి

మచిలీపట్నం, మార్చి 11 :పెండింగ్ లో ఉన్న రాజీ పడదగ్గ సివిల్ మరియు క్రిమినల్ కేసులను సత్వరమే పరిష్కరించడమే జాతీయ లోక్ అదాలత్ యొక్క ముఖ్య ఉద్దేశం అని కృష్ణా జిల్లా జడ్జి జి. గోపి అన్నారు.జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా న్యాయ సేవాసదనము లో న్యాయమూర్తుల న్యాయవాదుల సంయుక్త సమావేశానికి జిల్లా జడ్జి జి.గోపి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మార్చి 14వ తేదీన దేశవ్యాప్తంగా జాతీయ లోక్ ఆదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కృష్ణా జిల్లా వ్యాప్తంగా మచిలీపట్నం విజయవాడ గుడివాడ నందిగామ నూజివీడు తో సహా అన్ని న్యాయస్థానాలలో లో లోక్ ఆదాలత్ బెంచ్ లు ఏర్పాటు చేసినట్లు జిల్లా జడ్జి వివరించారు. కేసులు సత్వర పరిష్కారానికి న్యాయవాదులు పోలీసులు ఇతర అధికారులు సహకరించాలని ఆయన తెలియజేశారు. సత్వర న్యాయం పొందడం ద్వారా ప్రజలకు న్యాయవ్యవస్థ పై మరింత నమ్మకం పెరుగుతుందని అన్నారు. ఇటీవల భూపాల్ లో జరిగిన జాతీయ స్థాయి న్యాయమూర్తుల సమావేశంలో పాల్గొన్న కృష్ణా జిల్లా జడ్జి జి. గోపి లోక్ ఆదాలత్ మరియు మీడియేషన్ యొక్క వివరాలను తెలియజేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇటీవల కృష్ణా జిల్లాకు విచ్చేసిన సందర్భంగా మీడియేషన్ పై ప్రత్యేక సదస్సు నిర్వహించి కేసులు పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చిన విషయం జిల్లా జడ్జి తెలియ చేశారు. జిల్లా కోర్టులో కేసు పరిష్కారం కోసం వివిధ బెంచ్ లు న్యాయమూర్తులు న్యాయవాదులతో ఏర్పాటు చేసినట్లు, కక్షిదారులు తమ కేసులను లోకాదాలతో పరిష్కరించుకుని తగిన న్యాయం పొందాలని అన్నారు. చిన్న చిన్న తగాదాలు పరిష్కారం చేసుకోవడం ద్వారాగ్రామాల్లో శాంతి భద్రతలకు కాపాడటానికి లోక్ ఆదాలత్ లు దోహదపడుతుందని అన్నారు. కేసులను సత్వరమే పరిష్కరించడం ద్వారా కక్ష దారులకు న్యాయ వ్యవస్థ పై మరింత నమ్మకం పెరుగుతుందని తద్వారా కొత్త కేసులు ముందుకు వస్తాయని అన్నారు. గత లోక్ ఆదాలత్ లో రాష్ట్ర స్థాయిలో నాలుగో స్థానంలో ఉన్న కృష్ణాజిల్లాను మొదటి స్థానం స్థాయికి తీసుకురావాలని అందుకు న్యాయమూర్తులు న్యాయవాదులు పోలీస్ అధికారులు కక్షిదారులు పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని అన్నారు. లోక ఆదాలత్ లో పరిష్కారం చేసుకున్న సివిల్ ధావాలకు కోర్టు ఫీజు తిరిగి కక్షిదారులకు చెల్లిస్తారని అందుకోసం కృష్ణా జిల్లా కలెక్టర్ మరియు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ తో కూడా మాట్లాడినట్లు జిల్లా జడ్జి తెలియజేశారు. దేశవ్యాప్తంగా మార్చి 14వ తారీఖున జాతీయ లోక్ ఆదా లత్ ద్వారా కేసులు పరిష్కరించబడుతున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా న్యాయసే వాధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ రామకృష్ణయ్య, కృష్ణా జిల్లా అదనపు జిల్లా జడ్జిలు జీ. వెంకటేశ్వర్లు, బి.బాబు నాయక్ ఎస్. సుజాత మరియు బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి. పోతురాజు, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, పుప్పాల శివరామకృష్ణ ప్రసాద్, పేర్ని సురేష్, మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్లు గంజి నాగేంద్రం, సిద్దినేని సాయిబాబు, శిర్విశెట్టి నగధర్నాథ్, జి. రమాదేవి దేవి జి.వి రమణ, లంకి శెట్టి సాయి ఫణి సంతోష్, ఎం. సువర్ణ సోమరాజు, న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు

# నాణ్యతకు ప్రాధాన్యత నిస్తూ అభివృద్ధి పనులు

–గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

–బైపాస్ రోడ్డులో రూ.1.46 కోట్లపై జరుగుతున్న సిసి డ్రైన్, బ్యూటిఫికేషన్... అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే –నిర్మాణ పనుల పురోగతిని వివరించిన... మున్సిపల్ అధికారులు

–అలసత్వానికి తావు లేకుండా పట్టణ వ్యాప్తంగా అభివృద్ధి పనులు..

–అభివృద్ధి పనులకు ఆటంకం వస్తే...ఆక్రమణల తొలగింపు తప్పని సరి





గుడివాడ మార్చి 11 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) నాణ్యత,మన్నికకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. అభివృద్ధి పనులకు, ఆక్రమణలు అడ్డువస్తే తొలగించాలని అధికారులకు ఆయన సూచించారు. గుడివాడ పట్టణం బైపాస్ రోడ్డుకు ఇరువైపులా రూ.1.46 కోట్ల నిధులతో జరుగుతున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులను, నాగవరప్పాడు వంతెన పై జరుగుతున్న బ్యూటిఫికేషన్ అభివృద్ధి పనులను మున్సిపల్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి వివరాలను కమిషనర్ మనోహర్ ఎమ్మెల్యే రాముకు వివరించారు. ఆటంకం లేకుండా కీలకమైన డ్రైనేజీ పనులను త్వరగతిన పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. నిర్మాణ పనులకు ఆక్రమణలు అడ్డువస్తే, తొలగించాలని అధికారులకు , చెప్పిన ఎమ్మెల్యే రాము, బ్యూటిఫికేషన్ పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ అలసత్వానికి తావు లేకుండా గుడివాడ పట్టణ వ్యాప్తంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.ముఖ్యంగా అభివృద్ధి పనుల్లో నాణ్యత,మన్నికకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అందరి మంచి కోసం చేస్తున్న అభివృద్ధి పనులు,కొందరి స్వార్థం కారణంగా అవాంతరాలు తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, పంద్రాజు సాంబయ్య, కంచర్ల సుధాకర్, పొట్లూరి కృష్ణారావు, గోకవరపు సునీల్,కడియాల గణేష్ , మరీదు రోహిణి, వేసపోగు సుందరయ్య, పురపాల సంఘ అధికారులు పాల్గొన్నారు.

# బైండోవర్ బాండ్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి 30 రోజుల రిమాండ్

పాత నేరస్తులు సత్ప్రవర్తనతో మెలగాలి, చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయి

శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోము

బైండోవర్ నిబంధనలు అతిక్రమిస్తే భారీ మొత్తంలో జరిమానా, లేదా రిమాండ్‌కు తరలిస్తాం

అవసరమైతే పీడీ చట్టం ప్రయోగించి జిల్లా బహిష్కరణ విధించడానికి కూడా వెనుకడబోము




జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్‌బాపట్ల నేటి శుభోదయమార్చ్ 11 :నేరస్తులు, చెడు నడత కలిగిన వ్యక్తులు సత్ప్రవర్తనతో మెలగాలి. చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయని, అవసరమైతే పీడీ చట్టం ప్రయోగించి జిల్లా బహిష్కరణ విధించడానికి కూడా వెనుకడబోమని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, బైండోవర్ బాండ్ నిబంధనలను ఉల్లంఘించిన కంప వంశీ అలియాస్ బాబును వెదుళ్ళపల్లి ఎస్సై భాగ్యరాజ్ బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వృక్షనగర్ కు చెందిన కంప వంశీ అలియాస్ బాబు దీఓూా–2023 చట్టం సెక్షన్ 141 కింద సత్ప్రవర్తన బాండ్ తీసుకున్నప్పటికీ తిరిగి నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడటంతో, బాపట్ల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ బాండ్ నిబంధనలు అతిక్రమించినందుకు గాను రెండు లక్షల రూపాయల జరిమానా చెల్లించవలసిందిగా నిందితుడికి నోటీస్ జారీ చేయడం జరిగింది. అతడు వాటికి స్పందించకుండా చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుండడంతో మేజిస్ట్రేట్ ఉత్తర్వుల మేరకు అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం బాపట్ల సబ్ జైలుకు తరలించడం జరిగింది. అతడికి 30 రోజులు రిమాండ్ విధించడం జరిగింది.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో వివిధ నేరాలకు పాల్పడి, భవిష్యత్తులో కూడా నేర ప్రవృత్తిని కొనసాగించే అవకాశం ఉన్న వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచమన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులను గుర్తించి, వారు ఎటువంటి అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా నియంత్రించడమే పోలీస్ శాఖ ప్రధాన ఉద్దేశమన్నారు. దానిలో భాగంగా అనుమానిత వ్యక్తులను ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ సమక్షంలో 'బైండోవర్' చేయడం జరుగుతుందన్నారు. ఎవరైతే బైండోవర్ నిబంధనలను అతిక్రమిస్తారో, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాండ్ నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను సదరు వ్యక్తులకు భారీ మొత్తంలో జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఒకవేళ ఆ మొత్తాన్ని చెల్లించని పక్షంలో లేదా నేర ప్రవృత్తిని వీడని పక్షంలో వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే పీడీ చట్టం ప్రయోగించి జిల్లా బహిష్కరణ విధించడానికి కూడా వెనుకడబోమని హెచ్చరించారు.

వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పలు నేరాలకు పాల్పడిన వంశి అలియాస్ బాబును సత్ప్రవర్తనతో మెలగేందుకు బైండోవర్ చేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు లేదన్నారు. తరచూ చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడంతో బైండోవర్ నిబంధనలను అతిక్రమించినందుకు గాను రెండు లక్షల రూపాయలు అపరాధ రుసుము చెల్లించవలసిందిగా నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ చట్టబద్ధమైన ఆదేశాలను పట్టించుకోకపోవడంతో అతడికి 30 రోజుల రిమాండ్ విధించడం జరిగిందన్నారు. బాపట్ల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఉత్తర్వుల మేరకు అతడిని వెదుళ్ళపల్లి ఎస్సై బాపట్ల సబ్ జైలుకు తరలించడం జరిగిందన్నారు.

జిల్లాను నేరరహితంగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చట్టపరమైన చర్యలకు ప్రజలందరూ సహకరించాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారాన్ని సంబంధిత పోలీసు అధికారులకు లేదా టోల్ ఫ్రీ నెంబర్ 112కు కాల్ చేసి తెలిపి, శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తి గోప్యంగా ఉంచబడతాయన్నారు.




## మంచినీటి ట్యాంకులు శుభ్రపరచి క్లోరినేషన్

దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ–ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలోని మంచినీటి ట్యాంకులను బుధవారం శుభ్రపరిచారు. గ్రామంలో ఉన్న మొత్తం ఏడు మంచినీటి ట్యాంకుల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి, బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రపరిచి క్లోరినేషన్ నిర్వహించారు.గ్రామ ప్రజలకు రక్షితమైన మంచినీటిని అందించడమే తమ లక్ష్యమని పంచాయతీ పాలకవర్గ సభ్యులు తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అలాగే నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుండాలని సూచించారు.నీటి సరఫరా అంతరాయం లేకుండా ఉండేందుకు గ్రామ పంచాయతీ పరిధిలోని వాటర్ ట్యాంకులను ప్రతి నెలా శుభ్రపరుస్తున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత్ కుమార్, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, రూపా రాంబాబు, గ్రామస్తులు దేవయ్య, శంకరగిరి అయ్యప్ప, చిలకా శ్రీను, పంపు ఆపరేటర్లు రాంబాబు, అన్నవరం, అజీజ్, రాఘవులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ మున్సిపల్ సమస్యలపై ఆగ్రహించిన

రాజేందర్ గౌడ్

నేటి శుభోదయ వికారాబాద్ 11 మార్చి : బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ వికారాబాద్ మున్సిపాలిటీలో కొనసాగుతున్న పలు సమస్యలపై తీవ్రంగా స్పందించారు. వికారాబాద్ పట్టణంలో మున్సిపల్ శాఖ పనితీరు సరిగా లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పట్టణంలోని అనేక ప్రాంతాల్లో వీధి దీపాలు సరిగా పనిచేయకపోవడం వల్ల రాత్రి సమయంలో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. అదే విధంగా చెత్త సేకరణ కోసం అవసరమైన చెత్త ఆటోలు తగినంతగా లేకపోవడం కారణంగా పట్టణంలో శుభ్రత లోపిస్తున్నదని అన్నారు.ఇంకా కొన్ని ప్రాంతాల్లో మ్యాన్ హోల్ కవర్లు సరిగా లేకపోవడం ప్రజల భద్రతకు ప్రమాదకరంగా మారిందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ప్రైవేట్ ఖాళీ ప్లాట్లలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడంలో కూడా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించేందుకు మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.భవిష్యత్తులో వికారాబాద్ పట్టణ ప్రజలు, ముఖ్యంగా 34వ వార్డు నివాసులు ఇలాంటి సమస్యలతో ఇబ్బందులు పడకుండా చూడాల్సిన పూర్తి బాధ్యత మున్సిపల్ కమిషనర్‌దేనని రాజేందర్ గౌడ్ స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడంలో మున్సిపాలిటీ అధికారులు మరింత బాధ్యతగా వ్యవహరించాలని ఆయన హెచ్చరించారు.

# అవకాడో, దానిమ్మ.. ఇలా పండించవచ్చు!





ద్రాక్ష, డ్రాగన్ ఫ్రూట్ లేదా తీగజాతి పంటలను ఆకారంలో ఉండే ఇనుప ట్రెల్లిస్ పద్ధతిలో సాగు చెయ్యటం తెలిసిందే. అయితే, ఫ్రటెల్లి ఫ్రూట్స్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ (ఎఫ్‌పీసీ) దానిమ్మ, అవకాడో వంటి పొద పంటలను సైతం వినూత్నంగా ఈ పద్ధతిలోనే సాగు చేస్తోంది. మహారాష్ట్ర రాష్ట్రం నాసిక్ సమీపంలో పింపాల్‌గోన్ బసంత్ వద్ద ఫ్రటెల్లి ఫ్రూట్స్ వ్యవసాయ క్షేత్రం ఉంది. అనంత్ బి మోర్ దీనికి చైర్మన్‌గా ఉన్నారు. భారతీయ ఉద్యాన తోటల సాగు రంగంలో ఇదొక విప్లవాత్మక మార్పుగా చెప్పుకోవచ్చు. డ్యూక్ 7 వేరు మూలంపై గ్రాఫ్ట్ చేసిన మలుమ అవకాడో చెట్లను, భగువ రకం దానిమ్మ చెట్లను ట్రెల్లిస్ పద్ధతిలో సాగు చేస్తున్నారు. ప్రెసిషన్ ఫార్మింగ్‌లో భాగంగా ట్రెల్లిస్ పద్ధతిలో ద్రాక్షతో పాటు దానిమ్మ, అవకాడో తోటలను పెంచుతున్నారు. మొక్కలు నాటేటప్పుడే శాస్త్రీయ పద్ధతిలో నేలను సిద్ధం చేస్తున్నారు. భూగర్భ డ్రైనేజీ, ఆధునిక నీటి యాజమాన్య పద్ధతిని అనుసరిస్తున్నారు. కొమ్మలను ట్రెల్లిస్‌కు అనుగుణంగా ప్రూనింగ్ చేస్తూ పెంచుతున్నారు. కొమ్మలన్నిటికీ సూర్యరశ్మి, గాలి తగలడానికి, కాయ కోతకు, పిచికారీ చేసే ద్రావణాలు/ పురుగుమందులు చెట్టు మొత్తానికీ అందించడానికి, సమర్థవంతంగా చీడపీడలను నియంత్రించ డానికి.. ఇలా ఈ పద్ధతి ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని చెబుతున్నారు. కాయలన్నిటికీ ఎండ తగిలేలా చూడటం ద్వారా మచ్చలు లేని, నిగారింపుతో కూడిన నాణ్యమైన కాయలను పండిస్తోంది ఫ్రటెల్లి ఫ్రూట్స్ ఎఫ్‌పీసీ. సమస్యాత్మక వాతావరణ పరిస్థితుల్లో, భారీ వర్షాల తర్వాత కూడా ఆరోగ్యదాయకమైన దానిమ్మ పండ్ల దిగుబడి తీస్తుండటం విశేషం. ఎఫ్‌పీసీ సభ్యులైన రైతులకు అధిక దిగుబడులు సాధించడానికి లాభదాయకమైన, మెరుగైన సాగు పద్ధతులపై ఈ ఎఫ్‌పీసీ శిక్షణ ఇస్తోంది.


### 25-26 తేదీల్లో బయోచార్‌పై జాతీయ సదస్సు

భూసారం పెంపుదలతో పాటు పర్యావరణ కాలుష్యాన్ని గణనీయంగా తగించటంలో ప్రత్యేక పద్ధతుల్లో తయారు చేసే కట్టె బొగ్గు (బయోచార్) ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది. అంతర్జాతీయంగా కార్బన్ క్రెడిట్స్ పొందే అవకాశం ఉండటంతో రైతులతో పాటు అనేక మంది వ్యక్తులు, వాణిజ్య సంస్థలు బయోచార్ ఉత్పత్తి రంగంలోకి ప్రవేశిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 25,26 తేదీల్లో 'ప్రోగ్రెస్సివ్ బయోచార్ సొసైటీ, హైదరాబాద్' ఆధ్వర్యంలో హైదరాబాద్ యూసఫ్ గూడలోని ఎన్ఐ-ఎంఎస్ఎంఈ (నిమ్స్‌మే) ఆడిటోరియంలో జాతీయ సదస్సుజరగనుంది.ముందుగారిజిస్ట్రేషన్‌చేసుకోవాలి.ఇతర వివరాలకు.. సొసైటీఅకడమిక్స్ డైరెక్టర్ డా.ఎం.ఎ. ఆరిఫ్ ఖాన్ - 97018 76662.

## కొత్త రూల్.. ఎలక్ట్రిక్ వాహనాలకు సౌండ్ తప్పనిసరి!



రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని.. 2027 అక్టోబర్ 1 నుంచి అన్ని ఎలక్ట్రిక్ కార్లు, బస్సులు, ట్రక్కులకు అకౌస్టిక్ వెహికల్ అలర్ట్ సిస్టమ్ ను తప్పనిసరి చేయాలని రోడ్డు రవాణా - రహదారుల మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది. అక్టోబర్ 2026 తర్వాత.. తయారయ్యే అన్ని కొత్త ఎలక్ట్రిక్ వాహనాలు తప్పనిసరిగా ఈవీఏఎస్ కలిగి ఉండాలని మంత్రిత్వ శాఖ ఒక ముసాయిదా నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ సిస్టం వల్ల ఎలక్ట్రిక్ కారు కూడా సౌండ్ చేస్తుంది. ఈ సౌండ్ వల్ల కారును ఎవరైనా సులభంగా గుర్తించవచ్చు. అమెరికా, జపాన్, కొన్ని యూరోపియన్ యూనియన్ దేశాలు ఇప్పటికే హైబ్రిడ్ వాహనాలలో AVAS వాడకాన్ని తప్పనిసరి చేశాయి. ఇది రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో సహాయపడుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని రోడ్డు రవాణా - రహదారుల మంత్రిత్వ శాఖ ఇండియాలో కూడా ఈ విధానం అమలు చేయాలని సంకల్పించింది. నిజానికి ఎలక్ట్రిక్ కార్లు.. ఫ్యూయెల్ కార్ల మాదిరిగా సౌండ్ చేయవు. దీనివల్ల ముందు వెళ్తున్న కారుకు లేదా వ్యక్తులకు వెనుక ఒక కారు వస్తుందనే విషయం తెలియకుండా పోతుంది. ఇలాంటి సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకునే ఎలక్ట్రిక్ కార్లలో అకౌస్టిక్ వెహికల్ అలర్ట్ సిస్టమ్ ఉండాలని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.



# పోషకాల రాగి... మధుమేహ వ్యాధిగ్రస్తులకు దివ్యౌషధం



**రాగి సంగటి, జావపై మక్కువ చూపుతున్న ప్రజలు**

**మార్కెట్‌లో పదార్థాలకు డిమాండ్**

**ఆశాజనకంగా ధరలు పెరిగిన పంట సాగు**

**మధుమేహ వ్యాధిగ్రస్తులకు దివ్యౌషదం**



ప్రధాన ఆహార పంటల్లో రాగి పంట ఒకటి. చిరుధాన్యం పంటగా రాగి పండిస్తారు. ఖరీఫ్, రబీ సీజన్లతో పాటు వేసవిలో కూడా రాగి సాగు అధికంగా చేస్తారు. రాగిలో క్యాల్షియం అధికంగా ఉండడం, కొవ్వుపదార్థాలు తక్కువగా ఉండడం, పీచుపదార్థం కావడం, వరి, గోధుమల కంటే పోషకాల శాతం ఎక్కువ ఉన్న మంచి పౌష్టికాహారం కావడంతో ఇటీవల కాలంలో రాగి వినియోగం పెరిగింది. దీంతో రాగి సాగు విస్తీర్ణం ప్రస్తుతం పెరిగింది. ప్రభుత్వాలు కూడా రాగి పంటకు మద్దతు ధర కల్పించడంతో రైతులు లాభాలు పొందుతున్నారు.

బంగారుపాళెం: నియోజకవర్గంలో రైతులు చిరుధాన్యాల పంటల సాగుపై దృష్టి సారించారు. ముఖ్యంగా రాగి పంట సాగుపై ఆసక్తి చూపుతున్నారు. నీటి తడులకు అవకాశం ఉన్న రైతులు రాగి పంటతో పాటు వేరుశనగ సాగు చేస్తున్నారు. ప్రస్తుతం రాగులకు మంచి గిరాకీ ఉంది. గతంలో గ్రామాల్లో రాగి, జొన్న, సజ్జ, కొర్ర, సామ, అరికె పంటలు సాగు చేసేవారు. క్రమంగా ఆయా పంటల సాగు తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం కొన్ని గ్రామాల్లో రాగి, కొర్ర పంట సాగు చేస్తున్నారు. గ్రామాల్లో మధ్యాహ్న రాగి సంగటి వాడుతున్నారు. హోటళ్లలో కూడా రాగిసంగటి అందుబాటులో ఉంటోంది. షుగర్ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా రాగి సంగటి తినడానికి ఇష్టపడుతున్నారు. దీంతో రాగి ధాన్యానికి డిమాండ్ పెరిగింది. వరి కోసిన తరువాత రాగిపంట సాగు చేస్తున్నారు. రాగులు కిలో రూ.30 నుంచి రూ.40 వరకు ధర పలుకుతోంది. దీంతో రాగి పంట సాగుతో మంచి లాభాలు రాబడుతున్నారు.


### అధిక దిగుబడినిచ్చే రకాలు..

రాగి పంటలో అధిక దిగుబడినిచ్చే రకాల్లో మేలైన రకం మారుతిరకం. ఈ రకం పంట 85 రోజుల నుంచి 90 రోజుల్లో దిగుబడి వస్తుంది. తెగుళ్లను తట్టుకుని 10 క్వింటాళ్ల వరకు దిగుబడి ఇస్తుంది. అన్ని ప్రాంతాల్లో సాగు చేసేందుకు వీలుగా ఉంటుంది. మిగతా రకాలైన వేగావతి, సువర్ణముఖి, వకుళ, భారతి, హిమ, శ్రీచైతన్య రకాలు కూడా అధిక దిగుబడినిస్తాయి.

బంగారుపాళెంలో సాగు చేసిన రాగి పంట

### విత్తనశుద్ధి ఇలా..

రాగి పంట సాగు చేసే సమయంలో విత్తనశుద్ధి అవసరం. కిలో విత్తనానికి 2 గ్రాముల కార్బండిజం అనే మందు కలిపి విత్తనశుద్ధి చేయడం ద్వారా పంటకు తెగుళ్లు సోకకుండా ఉంటాయి. నారు నాటే పద్ధతిలో అయితే ఒక ఎకరానికి నారు కావాలంటే 2 కేజీల విత్తనాన్ని 5 సెంట్ల భూమిలో నారుమడిలో పోయాలి. 21 రోజుల తరువాత నారు నాటాలి. పొలం దున్నిన తరువాత ఆఖరి దుక్కిలో మూడు నుంచి నాలుగు టన్నుల పశువుల ఎరువులు వాడాలి. ఖరీఫ్‌లో వర్షాధారంగా పండించే రాగి పంటకు 24 కిలోల నత్రజని, 12 కిలోల భాస్వరం, 8 కిలోల పొటాషియం వేయాలి. అగ్గి తెగుళ్ల నివారణకు ట్రై సైక్లోజెల్ 6 గ్రాములను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. వెర్రి తెగులు నివారణకు 2 గ్రాముల మెటలాక్సిల్‌ను లీటరు నీటిలో కలిపి స్ప్రే చేస్తే సరిపోతుంది. కాండం తొలిచే పురుగు నివారణకు కొరాజిన్ 3 మిల్లీలీటరును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఈవిధంగా పంట సస్యరక్షణ చేస్తే పంట అధిక దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు వెల్లడిస్తున్నారు.



### రాగితో ఆరోగ్యం..

రాగి ఆహారంగా తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చు. రాగులతో చేసే సంగటి, రాగి జావ, రొట్టె తీసుకోవడం ఎంతో మంచిది. రాగులు 100 గ్రాములు తీసుకుంటే, అందులో 344 మిల్లీ గ్రాముల క్యాల్షియం, 328 క్యాలరీలు, 3,6 గ్రాముల పీచు పదార్థాలు, 7.3 గ్రాముల ప్రోటీన్ లభిస్తుంది. అందుకే పూర్వం ఎక్కువగా రాగులతో చేసిన పదార్థాలే తినేవారు. రాగి జావ తాగితే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అదుపులో ఉంటాయి. రాగులు వాడకంతో బరువు తగ్గుతారు.

# మిరాకిల్ మునగ: కరువును తట్టుకుంటుంది..లాభాల సిరి!

**అధిక సాంద్రత పద్ధతిలో విత్తనోత్పత్తి చేసిరైతులకు ఇస్తున్నరాస్ కేవీకే**



నీరు నిలవని ఇసుక గల ఒండ్రు నేలల్లో మునగ మంచి దిగుబడినిస్తుంది

కరువు వంటి ప్రతికూల వాతావరణాన్ని తట్టుకోవటానికి మునగ సాగు దోహద పడుతుంది. మెట్ట ప్రాంతాల్లో పండించుకోవచ్చు. మునగ కాయలతో పాటు ఆకుల పొడి, గింజల ద్వారా అదనపు ఆదాయం సమకూర్చుకోవచ్చు. గొప్ప రోగ నిరోధక, ఔషధ లక్షణాల కారణంగా మునగ ఉత్పత్తులకు ఔషధ పరిశ్రమలో అధిక డిమాండ్ ఉంది. మునగ ఆకును పొడి రూపంలో లేదా గుళికలు లేదా మాత్రలుగా విక్రయిస్తారు. దీని గింజల నుండి తీసిన నూనెలను ఆహార పదార్థాలు, సౌందర్య సాధనాల తయారీకి, వివిధ యంత్ర నూనెల తయారీకి ఉపయోగిస్తారు. 3 సంవత్సరాలలోపు ఆయిల్?మ్ తోటల్లో అంతర పంటగా కూడా మునగను సాగు చేసుకోవచ్చు. తిరుపతి జిల్లాలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి, సీనియర్ శాస్త్రవేత్త డా. ఎస్. శ్రీనివాసులు మునగ సాగుపై అందించిన వివరాలు...

మునగ (మోరింగ ఒలిఫెరా-) కరువును తట్టుకునే చెట్టు. మునగ కాయలు, ఆకులు, పువ్వులకు అధిక పోషక విలువలకు నిలయం . మునగ ఆకులు, గింజలు లేదా పండ్లు, పువ్వులు, వేర్లలో విటమిన్లు ఎ, సి, కాల్షియంతో పాటు మానవ ఆరోగ్యానికి ముఖ్యమైన అన్ని ఇతర ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. మునగ ఆకుల్లో నారింజలో లభించే విటమిన్ సి కంటే 7 రెట్లు ఎక్కువ,పాలలో లభించే కాల్షియం కంటే 4 రెట్లు, అరటి పండ్లలో లభించే ?టాషియం కంటే 3 రెట్లుపాలలో లభించే ప్రోటీన్ కంటే 2 రెట్లు ఎక్కువ.

### నీరు నిలవని నేలలు అనుకూలం

మునగ వేడి, ఉష్ణ మండల, సమశీతోష్ణ మండల ?ంతాల్లో బాగా పెరుగుతుంది. 25-30 డిగ్రీల ఉష్ణోగ్రత మునగ పూత రావడానికి అనుకూలం. వేడి, ?డి వాతావరణం దీనికి బాగా సరి?తుంది. ఈ పంట వివిధ రకాల నేలలకు అనుగుణంగా ఉంటుంది. కానీ 6.5-8.0 పీహెచ్ కలిగిన, బాగా ఇసుక గల ఒండ్రు నేలల్లో మంచి పంటనిస్తుంది. నీరు నిలవని తేలికపాటి ఇసుక లేదా లోతైన ఒండ్రు నేలలు అనుకూలం. నీరు బాగా ఇంకే నేలలు అనుకూలం. నేలను చాలాసార్లు బాగా దున్నాలి. వార్షిక రకాలకు 45"45"45 సెం.మీ. కొలతలు గల గుంతలు తవ్వాలి. ప్రతి గుంతకు 10 కిలోల కంపోస్ట్ లేదా పశువుల ఎరువు వేసి, నాటడానికి ముందు పై మట్టితో కలిపి నింపుకోవాలి. హెక్టారు భూమికి దాదాపు 1200-1500 మొక్కలను పెంచవచ్చు. వర్షాకాలంలో మొక్కలు నాటాలి. విత్తడానికి ఇది సరైన సమయం. మన దేశంలో అనేక మునగ రకాలు ఉన్నాయి. చాలా రకాలు కాయల ఉత్పత్తికి అనుకూలంగా ఉంటాయి, కొన్ని కొన్ని మాత్రమే మంచి ఆకు ఉత్పత్తిని ఇస్తాయి. అధిక దిగుబడినిచ్చే వార్షిక రకాలు వాణిజ్య సాగు ఎంపిక అనుకూలం. మునగ మొక్కలను విత్తనాలు లేదా కాండపు కత్తిరింపుల ద్వారా ప్రవర్ధనం చేయవచ్చు. ఏక వార్షిక రకాలను విత్తన ప్రవర్ధనం చేయటం వలన బలమైన వేర్ల వ్యవస్థ అభివృద్ధి చెంది, మొక్కలు కరువును బాగా తట్టుకుంటాయి. అధిక దిగుబడినిచ్చే రకాలను ఎంపిక చేసుకోవాలి. నాణ్యమైన విత్తనం కోసం విశ్వసనీయ నర్సరీలను (లేదా) వ్యవసాయ పరిశోధనా కేంద్రాలను సంప్రదించాలి. రాస్ - కేవీకే 2013-14 నుంచి అరెకరంలో అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేస్తున్న మునగ తోటలో విత్తనోత్పత్తి చేస్తోంది. రైతులకు మునగ విత్తనాలు, నారును అందిస్తోంది.



### రకాన్ని బట్టి నాటే దూరం

జూలై-అక్టోబర్ మధ్య నాటవచ్చు. పూత సమయంలో వర్షాలు లేకుండా విత్తే సమయం నిర్ణయించుకోవాలి. హెక్టారుకు సుమారు 500-625 గ్రా. విత్తనాలు అవసరం. విత్తనాలను 2.5-3 సెం.మీ. లోతులో విత్తవచ్చు. మొక్కలు బాగా నిలదొక్కుకోవడం కోసం, నాటడానికి ముందు 35-40 రోజులు పాలీబ్యాగ్‌లలో 70-90 సెం.మీ. ఎత్తుకు పెంచి తర్వాత ప్రధాన పొలంలో నాటుకోవాలి. సాగుదారులు ఎకరానికి 1000-1250 విత్తనాలను ఒక గుంతలో 2 విత్తనాల చొప్పున ఉపయోగించవచ్చు. రకం, సాగు పద్ధతిని బట్టి నాటే దూరం మారుతూ ఉంటుంది. ఏక వార్షిక రకాల మొక్కలను 2.5"2.5 మీ. దూరంలో నాటవచ్చు. పి.కె.ఎం-1 వంటి రకం 1.5"1.0 మీ. దూరంతో అధిక సాంద్రత పద్ధతిలో నాటవచ్చు. బహువార్షిక రకాల మొక్కలను 6"6 మీటర్ల దూరంలో నాటుకోవాలి.

### రెండు నెలలు విధిగా నీరు

ముఖ్యంగా పొడి పరిస్థితులలో మొదటి రెండు నెలలు క్రమం తప్పకుండా నీరు పెట్టాలి. మునగ చెట్లు కరువును తట్టుకుంటాయి, కానీ, పొడి కాలంలో ప్రతి 10-15 రోజులకు నీరు పెట్టడం వల్ల ప్రయోజనం ఉంటుంది. బిందు సేద్యం దిగుబడిని గణనీయంగా పెంచుతుంది. పూత రాలిపోకుండా ఉండాలంటే ఫిబ్రవరి-మార్చి నెలల్లో నీటిని తగ్గించాలి. కానీ, నీటి ఎద్దడిని నివారించడానికి తగినంత తేమను వుండేలా చూడాలి.

### కొమ్మ చివర్లను తుంచాలి

మునగ మొక్కలు 75 సెం.మీ. ఎత్తు ఉన్నప్పుడు పెరుగుతున్న చివర్లను తుంచి వేయాలి. తద్వారా పక్క కొమ్మలు పెరుగుతాయి. ఆ పక్క కొమ్మలు 40%-%60 సెం.మీ పొడవుకు చేరుకున్నప్పుడు, వాటి పైభాగాన్ని తుంచి వేయాలి. ఇలా చేయడం వల్ల మొక్కలు ఎక్కువ కొమ్మలతో గుబురుగా పెరుగుతాయి. ఎక్కువ కాయలతో దిగుబడి పెరుగుతుంది. బహువార్షిక రకాల్లో ప్రతి పంట తర్వాత కొమ్మలను కత్తిరించడం వలన కొత్త కొమ్మలు వచ్చి దిగుబడి పెరుగుతుంది. ఏక వార్షిక రకాల మొదటి పంట తర్వాత, కొత్త పంటను ప్రోత్సహించడానికి చెట్లను నేల నుండి ఒక మీటరు వరకు కత్తిరించాలి. ముఖ్యంగా మొక్కలు పెరిగే ?రంభ దశల్లో క్రమం తప్పకుండా కలుపు తీయటం చాలా అవసరం. మొక్కలు పూర్తి స్థాయిలో పెరిగి దిగుబడినిచ్చే వరకు, తక్కువ కాలవ్యవధి గల కూరగాయలతో అంతర పంటలు వేయడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ పద్ధతి కలుపు మొక్కల నియంత్రణలో కూడా సహాయపడుతుంది.

### సస్యరక్షణ

కాయ తొలిచే పురుగు లేత కాయలపై గుడ్లు పెట్టి కుళ్ళిపోయేలా చేస్తుంది. కాయలను తొలచి లోపలి గుజ్జును తినేస్తుంది. గొంగళి పురుగుల వల్ల పూత, మొగ్గలు ముందుగానే రాలిపోతాయి. సోకిన మొగ్గలను సేకరించి నాశనం చేయాలి. గొంగళి పురుగు లార్వా ఆకులను గుంపుగా తిని ఆకులు రాల్చుతాయి. బెరడు తొలచే పురుగు కాండం బెరడును తొలచి మొక్కను బలహీనపరుస్తుంది. ఆకు తినే పురుగు లార్వా మొక్కల ఆకులను తిని వాటి పెరుగుదలకు హాని కలిగిస్తుంది. తామర పురుగుల వల్ల కాయల మీద మచ్చలు ఏర్పడి నాణ్యత తగ్గుతుంది. వేరు, కాండం కుళ్లు వర్షాకాలంలో మురుగు నీరు ?యే సౌకర్యం లేని నేలలో ఎక్కువగా ఆశిస్తుంది. వీటి నిర్వహణకు శాస్త్రవేత్తల సూచనల ప్రకారం పురుగుమందులను వాడాలి.

### రకం, నిర్వహణను బట్టి దిగుబడి

సాధారణంగా మొక్కలు నాటిన 6-8 నెలల్లో మొదటి పంటను పొందవచ్చు. మొక్కలకు బదులు నేరుగా విత్తనాలు వేసుకుంటే తొలి పంటకు ఒక సంవత్సరం పడుతుంది. సంవత్సరానికి రెండుసార్లు రెండు పంటలు (జూలై-సెప్టెంబర్) మరియు (మార్చి-ఏప్రిల్) వస్తాయి ప్రారంభంలో మొదటి రెండు సంవత్సరాలలో, మొక్కలు 250-300 కాయలను దిగుబడినివ్వ గలవు. తర్వాత సంవత్సరాలలో 500 వరకు పెరుగుతుంది. సంవత్సరానికి హెక్టారుకు 31 టన్నుల కాయలను ఉత్పత్తి చేయవచ్చు. అనేక హైబ్రిడ్ జాతులు సంవత్సరానికి ఒక మొక్కకు 800-1000 కాయల దిగుబడిని అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. రకం, నిర్వహణ ఆధారంగా దిగుబడి గణనీయంగా మారుతుంది. వార్షిక రకాలు హెక్టారుకు 50-55 టన్నులను ఉత్పత్తి చేయగలవు.



Editor, Printed, Published and Owned by VANAMALA PULLAIAH, A, H.No. 8-56 , Kurukunda Village,Atmakur, Kurnool A.P. 518422, Ph. No. 90637 77056.Printed at : Telugu Vaartha Printers, Weaker Section Colony,Kurnool , Kurnool Dist, A.P. 518002.RNI : APTEL/2023/89024

# మతి పోగొడుతున్న అందాల జాన్వీ




అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ బాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చి చాలా కాలం అయ్యింది. కానీ ఇప్పటి వరకు అక్కడ ఏ ఒక్క సినిమాతో హిట్ కొట్టలేక పోయింది. అయినా కూడా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా ఎప్పుడు వార్తల్లో నిలుస్తూ పెద్ద హీరోల సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంటుంది. ప్రస్తుతం టాలీవుడ్ లో ఎన్టీఆర్ కు జోడీగా 'దేవర' సినిమాలో నటిస్తున్న ఈ అమ్మడు మరో వైపు రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబో మూవీలో కూడా నటిస్తున్న విషయం తెల్సిందే. ఒకే సారి టాలీవుడ్ లో రెండు పెద్ద సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు ముందు ముందు బాలీవుడ్ లో కూడా హిట్ కొట్టాలని తీవ్రంగా ప్రయత్నాలు చేస్తుంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేసింది. విభిన్నమైన డ్రెస్ లో జాన్వీ కపూర్ కన్నుల విందు చేసింది. నడుము అందం చూపిస్తూ, క్లీవేజ్ షో చేసిన ముద్దుగుమ్మ షో కి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఇలాంటి ఫోటో షూట్స్ కారణంగానే ఇన్నాళ్లు వార్తల్లో నిలుస్తోంది. అంతే కాకుండా హీరోయిన్ గా వరుస ఆఫర్లు సొంతం చేసుకుంటుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందగత్తెకు దక్కాల్సిన ఆఫర్లు ఇన్నాళ్లు దక్కలేదని కూడా కొందరు అంటున్నారు. ఎన్టీఆర్ తో చేస్తున్న దేవర సినిమాను సెప్టెంబర్ లో విడుదల చేయబోతున్నారు. ఎన్టీఆర్ తో జాన్వీ కపూర్ దేవర 2 లో కూడా కనిపించబోతున్న విషయం తెల్సిందే. రామ్ చరణ్, జాన్వీ కపూర్ ల జోడీ కోసం మెగా ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.





# నీలిరంగు చీరలో అందాల అనసూయ


సోషల్ మీడియా యుగంలో తెలుగమ్మాయిలు కూడా గ్లామర్ షో విషయంలో తగ్గేది లే అంటూ హాట్ హాట్ అందాలతో సందడి చేస్తున్నారు. ఇన్ స్టాగ్రామ్ లో రెగ్యులర్ గా అందాల ఫోటోలని అప్ లోడ్ చేస్తూ ఫ్యాన్స్ కి కావాల్సినంత ట్రీట్ ఇస్తున్నారు. బుల్లితెర మహారాణులు సైతం గ్లామర్ షోకి సై అంటున్నారు. వీరికి రోల్ మోడల్ ఎవరంటే వెంటనే యాంకర్ అనసూయ అని చెబుతారు. టెలివిజన్ పై యాంకరింగ్ అంటే అనసూయకి ముందు, అనసూయ తర్వాత అని చెప్పొచ్చు. అంతకు ముందుకి మాటలతో గారడీ చేసే యాంకరమ్మలు తరువాత అందంతో ఆకర్షిస్తూ కుర్రాళ్ళు కూడా టీవీలకి అతుక్కుపోయేలా చేస్తున్నారంటే అనసూయ వేసిన పునాది అని చెప్పాలి. ఈ బ్యూటీ జబర్దస్త్ తో యాంకర్ గా కెరియర్ స్టార్ట్ చేసింది. కామెడీ షోకి కాస్తా కలర్ ఫుల్ షోగా బాగా పాపులర్ కావడానికి అనసూయ అందం కూడా ఒక కారణం అని చెప్పొచ్చు. ఆ షో అనసూయకి స్టార్ ఇమేజ్ తీసుకొచ్చింది. ఆమె దారిలో తరువాత రష్మీ గౌతమ్ అడుగుపెట్టి సక్సెస్ అయ్యింది. బుల్లితెర నుంచి అనసూయ క్షణం మూవీతో బిగ్ స్క్రీన్ లోకి అడుగుపెట్టి అక్కడ కూడా సక్సెస్ అయ్యింది. రంగస్థలం, పుష్ప సినిమాలు అనసూయని ఏకంగా స్టార్ యాక్టర్ గా మార్చేశాయి. ప్రస్తుతం టాలీవుడ్ లో మంచి డిమాండ్ ఉన్న క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా అనసూయ మారిపోయింది. ఇక ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఇన్ స్టాగ్రామ్ లో ఫ్యామిలీ వెకేషన్ ఫోటోలతో పాటుగా తన హాట్ హాట్ ఫోటోషూట్ లని షేర్ చేస్తూ ఉంటుంది. ఈ ఫోటోలు విపరీతంగా వైరల్ అవుతాయి.. తాజాగా నీలిరంగు చీర కట్టుకొని అనసూయ దిగిన ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలలో ఆమె అందం కుర్రాళ్ళ మనసులని కొల్లగొట్టే విధంగా ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇక ఫోటోలపై అనసూయ ఇంటరెస్టింగ్ స్టోరీ కూడా రాసింది, ఒక మహిళగా నన్ను నేను ప్రేమించుకుంటున్నాను. ఒక మహిళగా నన్ను చూసి నేను గర్వపడుతున్నాను. ఒక మహిళగా నన్ను చూసుకొని నేను చాలా ఎగ్జైట్ కి గురవుతున్నాను అంటూ రాసింది.



క్లీవేజ్ షో మెరుపుల కపూర్ బ్యూటీ

**2019 లో టెలివిజన్ ఫ్యాషన్ సిరీస్ తో కెరీర్ ను ప్రారంభించిన ఆకాశ రంజన్ కపూర్ ఆ తర్వాత బుల్లితెర మరియు వెండి తెరపై తనదైన ముద్ర వేసేందుకు ప్రయత్నాలు చేస్తుంది. ఆకట్టుకునే**





**అందం తో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ అభిమానులు మాట్లాడుకుంటూ ఉంటారు. హీరోయిన్ గా ఈ అమ్మడి సినీ కెరీర్ ఆశించిన స్థాయిలో సంతృప్తికరంగా లేదు. కానీ సోషల్ మీడియాలో ఈమె షేర్ చేసే అందాల ఆరబోత ఫోటోలు మాత్రం ఈమెను స్టార్స్ పక్కన నిలుపుతున్నాయి అనడంలో సందేహం లేదు. తాజాగా మరోసారి ఆ స్థాయి ఫోటోలను షేర్ చేసింది. ఈసారి క్లీవేజ్ అందాలతో మతి పోగొడుతుంది. ముందుకు వంగి మరీ తన అందాలను నెటిజన్స్ కి చూపిస్తున్న ఆకాశ రంజన్ కపూర్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ స్థాయి అందంగా ఉన్నా కూడా పాపం ఈ అమ్మడికి అదృష్టం కలిసి రాకపోవడం వల్లే ఆఫర్లు రావడం లేదు అంటున్నారు. 2021 లో నెట్ ఫ్లిక్స్ లో వెబ్ సిరీస్ లో నటించడం ద్వారా ఈ అమ్మడు వెబ్ సిరీస్ లో అడుగు పెట్టింది. అక్కడ కూడా ఈ అమ్మడికి మంచి మార్కులు పడ్డాయి. రాబోయే రోజుల్లో ఈ అమ్మడు మోస్ట్ వాంటెడ్ బ్యూటీగా నిలవడం ఖాయం అంటూ ఇలాంటి ఫోటోలు చూసినప్పుడు ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.**

# ఎర్రకోక డిజైనర్ బ్లౌజులో కిర్రెక్కిస్తోంది!



పాతికేళ్ల వయసు.. కేవలం ఆరేళ్ల కెరీర్ లో ప్రియాప్రకాష్ వారియర్ సాధించినదేమిటి? అంటే.. నటిగా పరిణతి చెందింది. ఒరు ఆధార్ లవ్ చిత్రంతో మలయాళంలో అడుగుపెట్టిన ఈ బ్యూటీ వింక్ గాళ్ గా పాపులరైన సంగతి తెలిసిందే. ఒకే ఒక్క కన్ను గీటుడు దృశ్యంతో ఈ బ్యూటీ అనంతంగా హృదయాలను కొల్లగొట్టింది. ఇప్పటికీ ఎప్పటికీ తనను వింక్ గాళ్ అని పిలవనిదే .. ఏదీ ముందుకు సాగదు. అయితే ఈ ఆరేళ్ల కెరీర్ లో ప్రియా ఏం నేర్చుకుంది? అంటే నటిగా వృత్తిపరంగా అలాగే వ్యక్తిగతంగా ఉత్తమంగా మారిందని అభిమానులు అంటున్నారు. మునుపటితో పోలిస్తే తనలో పరిణతి ఎంతగానో పెరిగింది. ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లోను ప్రియా ప్రకాష్ జరంత జోరుగా ఉంది. ఇటీవల బోల్డ్ ఫోటోషూట్లతో యువతరాన్ని ఆకర్షిస్తోంది. గ్లామర్ డాళ్ పాత్రలతో పాటు నటిగా నిరూపించుకునే అవకాశాల కోసం వేచి చూస్తోందట. %యాశ్రీంశీ =ఘుං% - స్టార్ హీరోయిన్ బేబి బంప్‌ని దాస్తోంది! ప్రియా ప్రకాష్ ఓవైపు పెద్ద తెర అవకాశాలు.. మరోవైపు ఓటీటీ అవకాశాల్ని ప్రియా ఒడిసిపట్టుకుంటోంది. ఇంతకుముందు యువహీరో నితిన్ సరసన అంధాధున్ రీమేక్ లో అవకాశం అందుకున్న ప్రియా ప్రస్తుతం టాలీవుడ్ లో అవకాశాల కోసం వేచి చూస్తోంది. ఇంతలోనే ప్రియా స్టన్నింగ్ క్యాచీ ఫోటోషూట్లు నెట్ ని షేక్ చేస్తున్నాయి. తాజాగా ప్రియా షేర్ చేసిన ఫోటోగ్రాఫ్ ఎంతో ప్రత్యేకంగా ఆకట్టుకుంటోంది. డిజైనర్ బ్లౌజ్, రెడ్ శారీలో ప్రియా ఎంతో ట్రెడిషనల్ గా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది.



NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .